# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | శనివారం, 08 - జూన్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 325 | పేజీలు 07 | వెల : 6/-


# ఎన్డీఏ నేతగా మోడీ

**బలపర్చిన చంద్రబాబు, నితీశ్**

**ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించిన రాష్ట్రపతి**

**మూడోసారి ప్రధానిగా ఆదివారం ప్రమాణస్వీకారం**

**న్యూఢిల్లీ :** బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి చెందిన పలు పార్టీల ఎంపీలు మోడీని తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. పాత పార్లమెంటు భవనంలోని సెంట్రల్ హాల్‌లో జరిగిన సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకుడు రాజ్‌నాథ్‌సింగ్.. మోడీ పేరును ప్రతిపాదించారు. ఆయన నాయకత్వాన్ని సమర్థిస్తూ ఎన్డీఏ ఎంపీలు ఏకగ్రీవ తీర్మానం చేశారు. దీంతో ప్రధానిగా మూడోసారి ప్రమాణస్వీకారం చేయటానికి ఆయనకు మార్గం సుగమమైంది. ఈ సమావేశానికి ఎన్డీఏలోని పలు పార్టీల అధినేతలు, ముఖ్య నాయకులు, ఎంపీలు, ముఖ్యమంత్రులు, సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఎన్డీఏ ఎంపీల సమావేశానికి ముందు బీజేపీ సీనియర్ నేత ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ.. ఆదివారం నాడు ప్రధానిగా మోడీ ప్రమాణస్వీకారం చేస్తాడని స్పష్టం చేశారు. ఈ నెల 9న సాయంత్రం ఆరు గంటలకు మోడీ ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుందని పాత పార్లమెంటు భవనంలోని సెంట్రల్ హాల్‌లో మోడీ నాయకత్వాన్ని సమర్ధించటానికి సమావేశమైన ఎన్డీఏ నేతలతో ప్రహ్లాద్ జోషి అన్నారు.

**ఎన్డీఏ భేటీలో పొగడ్తలే..**



నరేంద్ర మోడీ నాయకత్వంపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రశంసల జల్లు కురిపించారు. భారత్‌కు సరైన సమయంలో సరైన నాయకుడు దొరికారని, ఆయన మోడీ అని చంద్రబాబు పొగిడారు. మోడీకి విజన్, ఉత్సాహం ఉన్నాయన్నారు. పరిపూర్ణ కార్యదక్షత కలిగిన నాయకుడని అన్నారు.

**దేశానికి మోడీ ఒక స్ఫూర్తి: పవన్ కల్యాణ్**

ఎన్డీఏ నేతగా మోడీ పేరును బలపరుస్తూ మాట్లాడిన పవన్ కల్యాణ్ ఆయనపై ప్రశంసల జల్లు కురింపించారు. దేశానికి మోడీని ఒక స్ఫూర్తిగా అభివర్ణించారు. ఆ స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో అద్భుత విజయం సాధించామన్నారు. ఆయన దిశానిర్దేశంతో ఏపీలో 91 శాతం

మిగతా 7లో..

# 28లోగా పనులు పూర్తవ్వాలి!

# రేయింబవళ్లు పనులు చేయండి

**వర్షాకాలం పంటలకు నీరందిస్తాం**

**తుమ్మిడిహట్టి నిర్మించి తీరుతాం**

**ఎన్డీఎస్ నివేదిక ఆధారంగా యుద్ధ ప్రాతిపదికన డ్యామ్‌కు మరమ్మతులు**

**జ్యుడీషియల్ ఎంక్వయిరీ తర్వాత దోషులకు శిక్ష తప్పదు : భారీ నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రైతులు అధైర్య పడొద్దు.. ఈ వానాకాలం సీజన్‌కు సాగునీళ్లిస్తామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం నాసిరకంగా నిర్మించడం వల్లే మేడిగడ్డ కుంగిందన్నారు. ప్రాజెక్టు రిపేర్లను గత ప్రభుత్వం పట్టించుకోలేదని, అందుకుని యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేస్తున్నట్టు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల వద్ద మరమ్మతు పనులు చేపట్టినట్టు చెప్పారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్నారం, మేడిగడ్డ లక్ష్మీబ్యారేజ్, పెద్దపల్లి జిల్లాలోని సుందిళ్ల(పార్వతి) బ్యారేజీని మంత్రి సందర్శించారు. మరమ్మతు పనులను పరిశీలించి.. ఇంజినీర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మేడిగడ్డలోని ఎల్‌ఎంటీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడారు.

ప్రాజెక్టు మరమ్మతులను గత ప్రభుత్వం పట్టించుకోలేదని, తాము అధికారంలోకి రాగానే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అధికారులతో ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు రక్షణ కోసం 3 ఏజెన్సీలకు పనులు అప్పగించినట్టు తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన తప్పిదాలను తెలుసుకునేందుకు జస్టిస్ ఘోష్



కమిషన్ బ్యారేజీ సందర్శనకు వస్తుందన్నారు. తమ మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా తమ్మిడిహెట్టి ప్రాజెక్టు తప్పనిసరిగా నిర్మిస్తావన్నారు. వర్షాకాలం లోపు మరమ్మతులు వేగవంతం చేసి రైతులకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అన్నారం ప్రాజెక్ట్‌లో 60శాతం,

మిగతా 7లో..

# ఆదాయం పెంచే మార్గాలు అన్వేషించండి

**ప్రభుత్వ శాఖలకు డిప్యూటీ సీఎం**

**ఆర్థికశాఖ మంత్రి భట్టి ఆదేశాలు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం పెంచే మార్గాలు అన్వేషించాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్థిక, రెవెన్యూ, ఎక్సైజ్, రవాణా, ఆరోగ్యశ్రీ విభాగాల పనితీరును సమీక్షించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండేండ్ల ఆర్థిక ప్రగతిని పరిశీలించారు. అన్ని శాఖలు ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని పటిష్టపరిచి బడ్జెట్ అంచనాలను అందుకోవాలని సూచించారు. అలాగే ఆదాయం పెంచుకునేందుకు వాణిజ్య పన్నుల శాఖలో వేసిన కమిటీ పనితీరును ఆర్టీసీ ప్రస్తుతం వివిధ బ్యాంకులు, సంస్థలకు చెల్లిస్తున్న రుణాల వడ్డీ రేట్లను సమీక్షించుకొని, తక్కువ వడ్డీ రేటు ఇచ్చే సంస్థలకు రుణాలు బదలాయించుకోవాలని ఆదేశించారు. ఇటీవల సింగరేణిలో ఇలాంటి ప్రయోగం చేయడం ద్వారా వందల కోట్ల ప్రయోజనం చేకూరిందంటూ ఆ వివరాలను ఆర్టీసీ, రవాణా శాఖ అధికారులకు వివరించారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయనీ, ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ఈ ప్రక్రియ ప్రారంభమైనా పురోగతి లేకపోవడానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూములు కబ్జా చేసి ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా ప్రయోజనం పొందే ప్రమాదం ఉందనీ, అందువల్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. హౌసింగ్ బోర్డ్, రాజీవ్ స్వగృహ పథకాల ద్వారా నిర్మించిన ఇండ్లు, వచ్చిన ఆదాయ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికీ విక్రయించని ఇండ్లు, ఇండ్ల స్థలాల పరిస్థితిని సమీక్షించారు. ఆరోగ్యశ్రీ బకాయిలను నెలవారి చెల్లించే పద్ధతిని ఆచరణలో పెడతామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో అమలు చేస్తున్న ప్యాకేజీల ధరలకే ప్రయివేటు ఆస్పత్రుల్లో చికిత్సలు అందించేలా వారిని ఒప్పించాలని, ఈ పథకం సామాజిక బాధ్యతలో భాగమని వివరిస్తూ, వారితో చర్చలు జరపాలని చెప్పారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, కమర్షియల్ టాక్స్ కమిషనర్ శ్రీదేవి, రవాణా శాఖ కమిషనర్ బుద్ధ ప్రసాద్, ఆర్థిక శాఖ జాయింట్ సెక్రెటరీ హరిత, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా మల్లన్న..

**కాంగ్రెస్ అభ్యర్థిని వరించిన విజయం**

**నల్లగొండ-ఖమ్మం-వరంగల్ నియోజకవర్గ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపులో వీడిన ఉత్కంఠ**

**ద్వితీయ ప్రాధాన్య ఓట్ల లెక్కింపు తర్వాత కూడా మల్లన్నకే ఆధిక్యం**

**సీఈవో అనుమతితో విజేతగా ప్రకటించిన ఆర్వో..**

**సిటింగ్ సీటును కోల్పోయిన బీఆర్ఎస్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఎమ్మెల్సీ పట్టభద్రుల స్థానానికి జరిగిన ఉప ఎన్నికలోనూ బీఆర్ఎసకు భంగపాటు తప్పలేదు. సిటింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని సైతం ఆ పార్టీ నిలబెట్టుకోలేకపోయింది. శాసనమండలి నల్లగొండ- ఖమ్మం- వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌కుమార్ విజయం సాధించారు. ద్వితీయ ప్రాధాన్య ఓట్ల లెక్కింపు అనంతరం కూడా ప్రధాన ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగు రాకేశ్‌రెడ్డి కంటే భారీ ఆధిక్యంలో ఉండడంతో మల్లన్నను విజేతగా ప్రకటించారు. స్వతంత్ర అభ్యర్థులతోపాటు బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డి ఎలిమినేషన్ తర్వాత కూడా మల్లన్న దాదాపు 18 వేల ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. కానీ, కోటా ఓటు లభించకపోవడంతో ఈసీ ఉన్నతాధికారుల అనుమతి తీసుకున్న తర్వాత ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరిచందన.. మల్లన్నను విజేతగా ప్రకటించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి.. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున జనగామ ఎమ్మెల్యేగా గెలవడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది.

ఈ స్థానానికి మే 27న పోలింగ్ జరగ్గా.. బుధవారం ఉదయం కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. మొత్తం 4,63,839 ఓట్లకు 3,36,013 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 25,824 ఓట్లు చెల్లకుండా పోయాయి. మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపు పూర్తయ్యేటప్పటికి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు 1,22,813 ఓట్లు దక్కగా, బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి 1,04,248, బీజేపీ అభ్యర్థి



ప్రేమేందర్‌రెడ్డికి 43,318, స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్‌కు 29,697 ఓట్లు వచ్చాయి. మొదటి ప్రాధాన్యంలో ఎవరికీ 'కోటా' ఓటు 1,55,095 రాకపోవడంతో ఎలిమినేషన్ పద్ధతిలో ద్వితీయ ప్రాధాన్య ఓట్ల లెక్కింపు చేపట్టారు. శుక్రవారం రాత్రి వరకు మూడో స్థానంలో ఉన్న ప్రేమేందర్‌రెడ్డి ఎలిమినేషన్

మిగతా 7లో..

# నేటి నుంచి ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు

**హైకోర్టు ఆదేశాలతో రంగారెడ్డి జిల్లాకు మినహాయింపు**

**టెట్ లేకుండానే టీచర్లకు ప్రమోషన్స్**

**గతంలో ఆగిపోయినప్పటి నుంచి ఇప్పుడు ప్రారంభం**

**మల్టీజోన్-1లో 22 వరకు నిర్వహణ.. మల్టీజోన్-2లో 30 వరకు పూర్తి**

**మూడేండ్లలోపు ఉద్యోగ విరమణ చేసే వారికి మినహాయింపు.. షెడ్యూల్ విడుదల**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో శనివారం నుంచి ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ తిరిగి ప్రారంభం కానుంది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం షెడ్యూల్‌ను శుక్రవారం విడుదల చేశారు. వెబ్ కౌన్సెలింగ్ ద్వారా బదిలీలను చేపడతామని స్పష్టం చేశారు. మూడేండ్లలోపు ఉద్యోగ విరమణ చేసే ఉపాధ్యాయులకు తప్పనిసరి బదిలీ నుంచి మినహాయింపు ఉంటుందని వివరించారు. మల్టీజోన్-1 పరిధిలో శనివారం నుంచి ఈనెల 22 వరకు, మల్టీజోన్-2 పరిధిలో శనివారం నుంచి ఈనెల 30 వరకు బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు. కోర్టు కేసులతో గతంలో ప్రక్రియ ఎక్కడ ఆగిపోయిందో అక్కడి నుంచే ఇప్పుడు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. టెట్‌తో సంబంధం లేకుండానే ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పిస్తామని వివరించారు. హైకోర్టులో స్టే ఉన్నందున రంగారెడ్డి జిల్లాకు మినహాయింపు ఉంటుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ప్రక్రియను చేపడతామని పేర్కొన్నారు. రాష్ట్రంలో 19 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించే అవకాశమున్నట్టు తెలిసింది. బదిలీల కోసం రాష్ట్రవ్యాప్తంగా 81,069 మంది ఉపాధ్యాయులు దరఖాస్తు చేశారు. వారిలో సుమారు 60 వేల మంది వరకు బదిలీ అయ్యే అవకాశముందని సమాచారం. గతేడాది ఆగస్టు, సెప్టెంబర్‌లో పదోన్నతులు, బదిలీల ప్రక్రియను విద్యాశాఖ చేపట్టింది. పదోన్నతులకు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి అంటూ సెప్టెంబర్‌లో హైకోర్టు తీర్పు ఇచ్చింది. దీంతో ఆ ప్రక్రియ నిలిచిపోయింది. దానికితోడు 317 జీవో వల్ల ఇతర జిల్లాల నుంచి ఉపాధ్యాయులు రావడం వల్ల తమ సీనియార్టీ దెబ్బతిని నష్టపోతున్నామంటూ ఉన్నత న్యాయస్థానంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యాయులు పిటిషన్ దాఖలు చేశారు. అప్పటికే మల్టీజోన్-1లో గెజిటెడ్ హెచ్‌ఎంలుగా పదోన్నతులు, బదిలీల ప్రక్రియను పూర్తి చేశారు. 782 మంది పదోన్నతులు పొందారు. స్కూల్ అసిస్టెంట్ బదిలీలు కూడా పూర్తయ్యాయి. అయితే స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులను చేపట్టలేదు. బదిలీ అయిన వారిని పాత స్థానాల నుంచి రిలీవ్ చేయలేదు. ఎస్జీటీల బదిలీలు కూడా ఆగిపోయాయి. మల్టీజోన్-1 పరిధిలో బదిలీ అయిన స్కూల్ అసిస్టెంట్లను వెంటనే రిలీవ్ చేయాలని బుర్రా వెంకటేశం ఆదేశించారు. శని, ఆదివారాల్లో స్కూల్ అసిస్టెంట్ ఖాళీల వివరాలతోపాటు సీనియార్టీ జాబితాను అందుబాటులో ఉంచాలని కోరారు. ఈనెల 10,11 తేదీల్లో సీనియార్టీ జాబితాపై అభ్యంతరాలను స్వీకరిస్తామని తెలిపారు. 12న తుది సీనియార్టీ జాబితా అందుబాటులో ఉంటుందని వివరించారు. ఈనెల 13 నుంచి 16 వరకు స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులకు ఎస్జీటీలు, తత్సమాన క్యాడర్ వారు వెబ్‌ఆప్షన్లను నమోదు చేస్తారని పేర్కొన్నారు. ఎస్జీటీలకు జిల్లా పరిషత్, ప్రభుత్వ యాజమాన్యాల్లో అన్ని సబ్జెక్టులకూ పదోన్నతులను కల్పించి ఉత్తర్వులను జారీ చేస్తారని తెలిపారు. 17న ఎస్జీటీల ఖాళీల వివరాలను ప్రకటిస్తామని పేర్కొన్నారు. వాటిపై అభ్యంతరాలను స్వీకరిస్తామని తెలిపారు. ఈనెల 18 నుంచి 20 వరకు ఎస్జీటీల బదిలీల కోసం వెబ్‌ఆప్షన్లను నమోదు చేయాలని సూచించారు. బదిలీల కోసం కౌన్సెలింగ్‌ను నిర్వహిస్తామని వివరించారు. ఈనెల 21,22 తేదీల్లో ఎస్జీటీల బదిలీలకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు. మల్టీజోన్-2 పరిధిలో శనివారం జిల్లా పరిషత్ పాఠశాలల్లో హెడ్మాస్టర్ పదోన్నతుల కోసం సీనియార్టీ జాబితాను ప్రకటిస్తామని వెంకటేశం పేర్కొన్నారు. వాటిపై అభ్యంతరాలను స్వీకరిస్తామని తెలిపారు. ఈనెల తొమ్మిదిన అభ్యంతరాలకు సమాధానమిస్తామని పేర్కొన్నారు. ఈనెల 10,11 తేదీల్లో తుది సీనియార్టీ జాబితాను విడుదల చేస్తామనీ, స్కూల్ అసిస్టెంట్ల నుంచి వెబ్‌ఆప్షన్లను స్వీకరిస్తామని

మిగతా 7లో..

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
08-06-2023



## 9న పద్మశాలి పరిణయ వధూవరుల పరిచయ వేదిక




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా పద్మశాలి మహిళా సంఘం, పద్మశాలి ఆత్మీయ సేవాసమితి సంయుక్త ఆద్వర్యంలో ఈ నెల 9న నిజామాబాదు నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో, "పద్మశాలి పరిణయ వధూవరుల పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్టు సంఘం ప్రతినిధులు చెప్పారు. శుక్రవారం నిజామాబాదు నగరంలోని కోటగల్లిలో ఉన్న జిల్లా పద్మశాలి సంఘంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పద్మశాలి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు, పరిచయ వేదిక చైర్మెన్ గుజ్జ రాజేశ్వరి,పద్మశాలి ఆత్మీయ సేవా సమితి అధ్యక్షుడు రాపెల్లి గురుచరణ్ మాట్లాడుతూ 9న ఉదయం 10 గంటలకు పరిచయ వేదిక కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. పెళ్లి సంబంధాలు అవసరమున్న పద్నశాలీలు అమ్మాయి, అబ్బాయి బయో డాటాతో నేరుగా కార్యక్రమానికి హాజరు కావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పెళ్ళి సంబంధాలు కుదిరిన పేద పద్మశాలీలకు ఉచితంగా సామూహిక వివాహాలు నిర్వహిస్తామన్నారు.పరిచయ వేదిక అబ్బాయి,అమ్మాయిలను నేరుగా వేదికపై పరిచయం చేయించడం జరుగుతుందని,హాజరు కాని వారి వివరాలు స్క్రీన్ పై ప్రదర్శించి పరిచయం చేస్తామన్నారు.పద్మశాలీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.ఈ మీడియా సమావేశంలో నిజామాబాద్ జిల్లా పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్గం హనుమాండ్లు,ప్రధాన కార్యదర్శి అవదూత దశరథం, కోశాధికారి గుడ్ల భూమేశ్వర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి చింతల గంగాదాస్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గుడ్ల చంద్రబాగ,పద్మశాలి పరిణయ వధూవరుల పరిచ వేదిక కన్వీనర్ బింగి మోహన్, కో కన్వీనర్ బండి నరహరి, మార్కండేయ మందిర కమిటీ చైర్మెన్ లక్కవత్రి దేవిదాస్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో బోధన్ విద్యార్థులు ఎంపిక




టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

తెలంగాణా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా, స్టేట్ క్రీడాకారుల ఎంపిక లో బోధన్ విద్యార్థులు ఎంపికయ్యారు. మే నెల 31నుండి జూన్ 1వరకు రెండు రోజుల పాటు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజారామ్ స్టేడియంలో అండర్ 08, 10, 12, 14, 16, 18 విభాగాలలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో నిజామాబాద్ జిల్లా బోధన్ కు చెందిన ఫిట్నెస్ అండ్ అథ్లెటిక్స్ క్లబ్ బోధన్ శిక్షణ సంస్థ విద్యార్థులు స్టేట్ లెవల్ కాంపిటీషన్ కు అండర్10 బాలికల విభాగంలో 80,300 మీటర్స్ రన్నింగ్ రేసులో టీ.మోక్ష, అండర్12 బాలుర విభాగంలో400 మీటర్స్ పరుగు పందెంలో శివ స్నేహిత్ ఎంపికయ్యారు.అండర్ 8 విభాగంలో 50 మీటర్ రన్నింగ్ రేసులో శ్రేయన్స్ ఎంపికవడం జరిగింది. రాష్ట్ర స్థాయిలో ఎంపికలో భాగంగా ఈ నెల 6న హనుమకొండలోని జే ఎన్ ఎస్ స్టేడియంలో అండర్12 జావాలింగ్ త్రోలో విగ్నేశ్వర్ రాష్ట్ర స్థాయిలో సిల్వర్ మెడల్ ను సాధించినట్లు సంస్థ నిర్వాహకులు రెహాన్ తెలిపారు.

## వర్షాకాలం దృష్ట్యా పూడికతీత పనులు వేగవంతం చేయాలి

### మున్సిపల్ అధికారులతో సమీక్షించిన మేయర్ దండు నీతూ కిరణ్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



మున్సిపల్ కార్యాలయంలోని మేయర్ గారి ఛాంబర్లో రెవిన్యూ, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, సానిటేషన్ అధికారులు మరియు సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని కమీషనర్ మంద మకరందతో కలిసి నిర్వహించినారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ముందస్తు నాలాల పూడికతీత పనులు వేగవంతం చేయాలని, త్రాగు నీరు కలుషితం కాకుండా లీకేజీలను గుర్తించి తక్షణమే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. వర్షాలు అధికంగా కురిస్తే వర్షపు నీరు లోతట్టు ప్రాంతాలలో చేరకుండా నీటిని మళ్లించేందుకు తాత్కాలిక నాళాలు ఏర్పాటుకు అన్ని తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. నగర శివారు ప్రాంతాలలో వీధి దీపాలు (ఎల్.ఇ.డి) లైట్స్ ఏర్పాటు వేగవంతం చేయాలని, నగరంలో కొన్ని ప్రాంతాల్లో లైట్స్ 24గంటలు వెలుగుతున్నట్లు దృష్టికి వచ్చిందని, వాటి నిర్వహణ సక్రమంగా చూడాలని సూచించారు. ఎన్నికలకు ముందు ప్రారంభించిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. వర్షాకాలంలో ప్రతి సంవత్సరం లాగే హరిత హారం కార్యక్రమానికి మొక్కలను సిద్ధం చేయాలని పచ్చదనాన్ని పెంపొందించాలని అన్నారు. చేపడుతున్న అక్రమ కుళాయి కనెక్షన్ల సర్వే పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ జిమ్స్ అన్ని వాడుకలో ఉండే విధంగా చూడాలని, ఏమైనా మరమ్మతులు ఉంటె తక్షణమే చేయించాలని, క్రీడా ప్రాంగణాలలో వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా శిధిలావస్థలో ఉన్న నిర్మాణాలను గుర్తించి ప్రమాదం జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. నగరంలో చెత్త నిర్వహణ ఆశించిన మేరకు జరగటం లేదని ఇందులోనూ పురోగతి సాధించాలని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. వర్ష కాలంలో విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున నాళాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, దోమల నివారణాలకు తగు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. డంపింగ్ యార్డ్ లో చేపడుతున్న బయో మైనింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. నివాస యోగ్య అనుమతులు పొంది వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న భవనాలను గుర్తించి మున్సిపాలిటి పన్ను ఎగవేతదారులను గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణాలు పూర్తైన ఇప్పటికి చాలా భవనాలకు ఇంటి పన్ను వసూళ్ళలో జాప్యం జరుగుతున్న విషయాన్ని అధికారులతో చర్చించారు. నగరంలో చాలా ప్రాంతాలలో అనుమతి లేకుండా తాత్కాలిక నిర్మాణాలు జరుగుతున్నాయని వ్యాపారాలు నిర్వహిస్తున్నారని వాటిపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పురోగతి గురించి చర్చించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ శంకర్, ఆఫీస్ మేనేజర్ రెవిన్యూ అధికారి నరేందర్, టౌన్ ప్లానింగ్ ఆధికారులు సత్యనారాయణ, డిప్యూటీ ఇంజినీర్లు ఆనంద్ సాగర్, ముస్తాక్ అహ్మద్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఇంజినీర్లు ఎం.హెచ్.ఓ సాజిద్ అలీ, రెవిన్యూ ఇన్స్పెక్టర్స్, సానిటరీ ఇన్స్పెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### రోగులకు మెరుగైన వసతులు కల్పించాలి

### నిబంధనలు పాటించని ఆస్పత్రులపై చర్యలు తప్పవు



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

వైద్య చికిత్స నిమిత్తం వచ్చే రోగులకు సరైన వసతులు కల్పించి మెరుగైన చికిత్స అందించాలని ఇంచార్జి డీఎంహెచ్ఓ తుకారాం రాథోడ్ ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రులను జిల్లా ఉప వైద్యాధికారిణి విద్యతో కలిసి ఇంచార్జి డిస్టిక్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ తుకారాం రాథోడ్ ఆక స్మికంగా తనిఖీలు నిర్వహించారు. రోగులకు అందిస్తున్న సేవల గురించి వివరాలు సేకరించారు. ఆస్పత్రిలో వసతుల లేమిని గుర్తించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నియమ నిబంధనలు పాటించని ప్రైవేటు ఆసుపత్రులపై కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీలలో వైద్యులు విఠల్ రాజు, సూపర్ వైజర్ నిర్మల, సిబ్బంది ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్‌ల కోసం ఉద్యమించాలి

### బిఎల్ఎఫ్ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల పిలుపు




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల కోసం ఉద్యమించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో బిఎల్ఎఫ్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న వక్తలు, బహుజన లెఫ్ట్ ఫ్రంట్ – బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్, ప్రముఖ డాక్టర్ కె. కేశవులు, ప్రముఖ న్యాయవాది బాస రాజేశ్వర్, జమాతే ఇస్లామిక్ హింద్ జిల్లా కన్వీనర్ ఎస్. కె. హుస్సేన్ బిఎల్ఎఫ్ రాష్ట్ర కమిటి సభ్యులు మేత్రి రాజశేఖర్, సబ్బని లత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే కుల జనగణన నిర్వహించిన అనంతరమే బిసి కులాల జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సమాజంలో నూటికి 65 శాతం ఉన్న బీసీ సమాజానికి చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. బిసి కులాల జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పిలుపునిచ్చిన బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకత్వానికి ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ కె. కేశవులు, ప్రముఖ న్యాయవాది, బీసి సీనియర్ ఉద్యమకారులు బాస రాజేశ్వర్ అభినందనలు తెలిపారు. బీసి రిజర్వేషన్ అమలు కావాలంటే బిఎల్ఎఫ్ లాంటి స్పష్టమైన సామాజిక న్యాయ దృక్పథంతో ఉద్యమించే సంస్థకు మాత్రమే సాధ్యమవుతుందన్నారు. బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ మాట్లాడుతూ కుల జనగణన బిసి కులాల జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని, బిసి కులాలకు ఐదు సంవత్సరాలకుగానూ లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయింపుకు ప్రణాళిక సిద్ధం చేయాలని, కామారెడ్డి బీసి డిక్లరేషన్ అమలు కోసం విధివిధానాలు రూపొందించాలని,జూన్ 7 నుంచి జూలై 4న నిర్వహించే దొడ్డి కొమురయ్య వర్ధంతి వరుకు రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించిన అనంతరం భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. ఈ పోరాటానికి బీసి సమాజం అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిఎల్ పి రాష్ట్ర కమిటి సభ్యులు అబ్బగోని అశోక్ గౌడ్, బిఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ లు కె. శ్రీనివాస్, సబ్బని లత,వివిధ బిసి కులాలకు చెందిన నాయకులు సిద్దయ్య, ఓం శంకర్, ఆర్. నర్సిహులు, దండు జ్యోతి, జన్నేపల్లి సత్యనారాయణ, సుభాష్, శ్రీనివాస్,గీతాంజలి, శ్రీమాన్ పాల్గొన్నారు.

## వచ్చే సోమవారం నుండి యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమాన్ని ఈ నెల 10వ తేదీ నుంచి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హను మంతు ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంటు ఎలక్షన్స్ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్య క్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికల ప్రక్రియ ముగి సినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధా విధిగా కొన సాగుతుందని కలెక్టర్ తెలిపారు.

## విద్యార్థులకు యూనిఫాంలు అందజేత...




టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

బోధన్ మండల మహిళా సమాఖ్య–1 ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫామ్లు కుట్టించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సంఘాల ద్వారా స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ చేయాలని నిశ్చయించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్,పీడీ,డీఆర్డీఏ ఆదేశాల మేరకు 2122 యూనిఫామ్స్ శుక్రవారం బోధన్ మండలంలోని నాగన్ పల్లి గ్రామంలో గల 2 ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో డీపీఎం రాచయ్య, ఏపీఎం వినోద్ కుమార్, ఏఏపీసీ చైర్మన్, విద్యార్థులు, వారి తల్లి తండ్రులు, సీసీ, విఓఏ పాల్గొన్నారు.

## మృగశిర కార్తెకు జోరుగా సాగిన చేపల అమ్మకం..

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి





వర్షాకాలానికి నాంది పలికే మృగశిర కార్తె శనివారం నుంచి ప్రారంభం కానుంది. ఖరీఫ్ సేద్యం కోసం ఉగాది తర్వాత పొలాలను దుక్కిదున్ని విత్తనాలు,ఎరువులను సిద్ధం చేసుకొని రోహిణి కార్తెలో కురిసిన ఓమోస్తరు వర్షానికి రైతులు వరి,కంది, పెసర సాగుకు శ్రీకారం చుట్టడం ఆనవాయితీ. జూన్ మొదటి వారంలో వచ్చే మృగశిర కార్తె వర్షానికి సూచికగా ఆరోజు గ్రామీణ ప్రాంతాల్లో పండగను చేసుకొని మారుతున్న వాతావరణానికి సిద్ధమౌతారు. ఈకార్తె ఆరంభంతో వ్యవసాయ పనులకు శ్రీకారం చుడతారు.ఈమేరకు మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం చేపల అమ్మకాలు విరివిగా కొనసాగాయి.మృగశిర కార్తె రోజు చేపలు తినడం ఆనవాయితీగా వస్తోంది కానీ మృగశిర కార్తె శనివారం రోజున రావడంతో శుక్రవారం నాడే చేపల వంటకాలు చేసుకొని భుజించారు. అందువలన ఈరోజు చేపలకు గిరాకీ ఎక్కువగా ఉండడంలో సందేహం లేదు. మండలంలోని ఠాణాకలాన్ గ్రామంలో చేపల విక్రయ దారులు 100 రూపాయలకు కిలో చేపలు విక్రయించగా, జానకంపేట్ తదితర గ్రామాలలో కిలో చేపలు 120 రూపాయలకు విక్రయించారు. ప్రత్యేకంగా వెలసిన చేపల అమ్మకం కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున ప్రజలు పోటీపడి చేపలను కొనుగోలు చేశారు.

## మురుగు కాలువల్లో యుద్ధప్రాతిపదికన పూడిక తొలగింపు పనులు



### క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పరిశీలించిన కలెక్టర్

### వర్షపు జలాలు నిలువ ఉండకుండా ముందస్తు చర్యలు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్



జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రాంతాలలో గల మురుగు కాలువల్లో వర్షపు జలాలు నిలువ ఉండకుండా పూడికతీత పనులను చేపట్టి పూర్తి స్థాయిలో వాటిని శుభ్రం చేయించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు.భారీ వర్షాలు కురిసినప్పుడు వర్షపు జలాలు మురుగు కాలువల్లోకి చేరి,పూడికతీత వల్ల ముందుకు వెళ్లే అవకాశం లేక నగరంలోని పలు ప్రాంతాలు జలమయంగా మారుతున్నాయి.ఈ నేపథ్యంలో కలెక్టర్ శుక్రవారం నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరందతో కలిసి నగరంలోని పలు సమస్యాత్మక ప్రాంతాలను క్షేత్ర స్థాయిలో సందర్శించి,డ్రైనేజీల స్థితి గతులను పరిశీలించారు.నిజామ్ కాలనీలోని డ్రైనేజీని,బోధన్ రోడ్ లోని రిలయన్స్ పెట్రోల్ బ్యాంకు సమీపంలో గల మురుగు కాల్వను,ఖిల్లా రోడ్ కు ఆనుకుని ఉన్న శ్రీనివాస్ కాలనీలోని డీ–54 కెనాల్ ను పరిశీలించి,అధికారులకు సూచనలు చేశారు.ప్రస్తుత వర్షాకాలంలో నగరంలోని ప్రాంతం కూడా జలమయంగా మారకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా మురుగుకాలువల్లో పేరుకుపోయిన పూడికతో పాటు చెత్తా,చెదారం తొలగింపజేయాలని,ఎక్కడ కూడా వర్షపు నీరు నిలువ ఉండకుండా ముందుకు ప్రవహించేలా డ్రైన్లను శుభ్రం చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.భారీ వర్షాలు కురియకముందే డీ–సిల్టింగ్ పనులను పూర్తి చేయించాలని సూచించారు.అవకాశం ఉన్నచోట జేసీబీయంత్రాలను వినియోగించాలని, వీలుకాని చోట పారిశుధ్య కార్మికులచే శుభ్రం చేయించాలన్నారు.పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి, సకాలంలో పూర్తి చేసేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ఇదివరకు వర్షాలు కురిసిన సమయాలలో వరద పరిస్థితి తలెత్తిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీ కరించాలన్నారు.డ్రైన్లలోకి చేరే వర్షపు జలాలు పూడిక కారణంగా ఎక్కడికక్కడ నిలిచిపోవడం వల్లే పలు ప్రాంతాలు జలమయంగా మారుతున్నాయన్నారు.ఈ సమస్యను పరిష్కరించేందుకు పూడికతీత పనులను పక్కాగా జరిపించాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట నగరపాలక సంస్థ ఇంచార్జ్ ఈ.ఈ ఆనంద్ సాగర్, డీ.ఈ వాసుదేవ్, ఏ.ఈలు ఇనాయత్,రవి తదితరులు ఉన్నారు.

TIMES OF VARTHA (08-06-24)fF_times of varha main (13-2).qxd 6/8/2024 6:56 AM Page 3



# అభ్యర్థుల హాల్ టికెట్ లను క్షుణ్ణంగా పరిశీలించాలి



**నిర్ధారణ కోసం ప్రతి సెంటర్ వద్ద 50 మంది అభ్యర్థులకు ఒకరు చొప్పున ఐడెంటిఫికేషన్ అధికారుల నియామకం**

**సమన్వయం ఏర్పరచుకొని ప్రశాంత వాతావరణంలో సాఫీగా పరీక్ష జరిగేందుకు సహకరించాలి**

**వాస్తవ అభ్యర్థినే పరీక్షకు హాజరవుతున్నట్లు నిర్ధారించాలి**

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ఎదుర్కోక తప్పదు**

**నిషేధిత వస్తువులు లోనికి తీసుకు వెళ్తే క్రిమినల్ కేసు నమోదు, డిబార్**


**ఐడెంటిఫికేషన్ అధికారుల శిక్షణ తరగతిలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ దిశా నిర్దేశం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల హాల్ టిక్కెట్లను క్షుణ్ణంగా పరిశీలించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సంబంధిత అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం ఐడెంటిఫికేషన్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వ హించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాటాడుతూ, ఈ నెల 09న ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల ప్రవేశ ద్వారం వద్ద అభ్యర్థుల హాల్ టిక్కెట్లను తనిఖీ చేయడానికి, నిర్దేశిత అభ్యర్థులు మాత్రమే ఎగ్జామ్ సెంటర్లోకి ప్రవేశిస్తున్నారని నిర్ధారించడానికి వీలుగా ప్రతి కేంద్రం వద్ద 50 మంది అభ్యర్థులకు ఒకరు చొప్పున ఐడెంటిఫికేషన్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. ఐడెంటిఫికేషన్ అధికారులు 9వ తేదీన తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాల వద్దకు ఉదయం 7 గంటలకే చేరుకొని చీఫ్ సూపరింటెండెంట్‌కు రిపోర్ట్ చేయాలని సూచించారు. సీఎస్ లతో సమన్వయం ఏర్పర్చుకుని ప్రశాంత వాతావరణంలో సాఫీగా పరీక్ష నిర్వహణ కోసం అవసరమైన సహకారాన్ని అందించాలని హితవు పలికారు. ముఖ్యంగా నిజమైన అభ్యర్థులే పరీక్షకు హాజరవుతున్నారా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. హాల్ టికెట్‌పై ఇటీవలి ఫోటో అతికించబడిందా లేదా అన్నది జాగ్రత్తగా గమనించాలన్నారు. ఒరిజినల్ ఐడి ప్రూఫ్ (ప్రభుత్వంచే జారీ చేయబడిన ఆధార్ కార్డ్, పాస్‌పోర్ట్, పాన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ మొదలైనవి) తనిఖీ చేసి, హాల్ టిక్కెట్‌తో సరిపోల్చాలని, వాస్తవ అభ్యర్థినే పరీక్షకు హాజరవుతున్నట్లు నిర్ధారించాల్సి ఉంటుందన్నారు. హాల్ టిక్కెట్‌పై ముద్రించిన ఫోటో అస్పష్టంగా ఉంటే, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోకి చీఫ్ సూపరింటెండెంట్ మినహా మిగతా వారెవరూ సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలను తీసుకెళ్లడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఇన్విజిలేటర్లు, పరిశీలకులు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పరీక్షా కేంద్రం లోనికి ప్రవేశించే ముందు పరీక్షా కేంద్రం ప్రవేశ ద్వారం వద్దనే సిబ్బంది వద్ద తమ సెల్‌ఫోన్‌లను డిపాజిట్ చేయాలని, ఎవరైనా ఈ నిబంధనను అతిక్రమిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అభ్యర్థి ఎవరైనా సెల్ ఫోన్, బ్లూటూత్, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలను పరీక్షా కేంద్రం లోనికి తీసుకువెళ్లడానికి ప్రయత్నిస్తే, క్రిమినల్ కేసు బుక్ చేయడంతో పాటు డిబార్ చేయబడతారని తెలిపారు. ఈ సమావేశంలో ప్రాంతీయ సమన్వయకర్త రామ్మోహన్, డీఈఓ దుర్గాప్రసాద్, డీఐఈఓ రవి కుమార్, విద్యాశాఖ పరీక్షల నియంత్రణ విభాగం సహాయ కమిషనర్ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి






**కలెక్టర్ రాహుల్ రాజ్**

**ఇంటింటి సర్వేపై సమీక్ష సమావేశం**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి ( బైండ్ల లక్ష్మణ్ ):

మిషన్ భగీరథ మంచినీటి కనెక్షన్ల పై ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గురువారం నిర్వహించిన వీడియో సమావేశం ద్వారా ఇచ్చిన ఆదేశాలు మేరకు , జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచనల మేరకు, మిషన్ భగీరథ మంచినీటి కనెక్షన్ల ఇంటింటి సర్వే కార్యక్రమంపై మెదక్, నర్సాపూర్ నియోజకవర్గం పనిచేసే ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రెటరీ లు అధికారులతో కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మిషన్ భగీరథ కనెక్షన్లు ఏర్పాటు చేసిన తర్వాత కుటుంబ సభ్యులు పెరగడంతో, తాగునీటి అవసరాలు అనుగుణంగా ఏర్పాటు కోసం పది రోజులపాటు సర్వే నిర్వహించాలన్నారు. మంచినీటి కనెక్షన్లు కుటుంబ సభ్యుల వివరాలు, నీటి అవసరాలు ఆర్డబ్ల్యూఎస్ శాఖ అభివృద్ధి చేసిన ప్రత్యేక యాప్ లో నమోదు చేయాలన్నారు. గ్రామాలలో 400 కన్నా తక్కువ కనెక్షన్లు ఉన్న పంచాయతీలలో పంచాయతీ సెక్రటరీలు సర్వే చేయాలన్నారు. 400 కన్నా ఎక్కువ కనెక్షన్లు ఉంటే, పంచాయతీ సెక్రెటరీ తో పాటు, అంగన్వాడి టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సర్వే నిర్వహించాలన్నారు. పెరిగిన కుటుంబాలకు అనుగుణంగా కావలసిన నీటి అవసరాలు గుర్తించాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో తయారుచేసిన ప్రత్యేక యాప్ పనితీరుపై జిల్లా నుండి నలుగురు అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగింది అన్నారు. సర్వే విధానం గురించి అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య ,జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, మిషన్ భగీరథ ఈ ఈ సంపత్, టీ వో టీ లు సంబంధిత అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు

## పూలే అంబేద్కర్ ఆశయ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా హైకోర్టు అడ్వకేట్ నక్కల సురేందర్





టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల పేదరిక విముక్తి కోసం పోరాటాలు మొదలుపెట్టి పేదలు, సామాజికంగా వెనుకబడిన వర్గం అభివృద్ధిలోకి రావడానికి, పెద్ద చదువులు చదువుకోవడానికి ఉన్న అవకాశాలు అన్నిటిని వాడుకోవాలని, ఏ ఒక్క దళిత బహుజనుడు కూడా చదువులో వెనకడుగు వేయొద్దని పూలే అంబేద్కర్ ఆశయ పోరాట సమితి సంఘం ఆలోచిస్తూ, వారి ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం పైన వత్తిడి తెచ్చి, పోరాటాలు చేసి గురుకుల హాస్టల్ మరియు మోడల్ స్కూల్ సాధించి పెట్టింది. అదేవిధంగా గౌలిదొడ్డి లాంటి గురుకుల స్కూళ్లను కూడా పేద విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చింది. అందులో మా పోరాటం ఉందని, మా పోరాట ఫలితంగా ఏర్పడ్డాయని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు చదువుకోవడానికి మేము చేసిన కృషి చాలా మేరకు ఫలించింది. ఉన్నత చదువులు చదువుకొని బయటి దేశాలకు కూడా దళిత జాతి బిడ్డల్ని పంపించాల్సిన అవసరం ఉందని, ఆ దశగా పోరాటాలు మొదలు చేస్తూ, గ్రామస్థాయిలో మురికి కాలువలు, మరుగుదొడ్లు, పారిశుధ్యం, చెట్ల పెంపకం లాంటి కార్యక్రమాలు విస్తృతంగా కావాలని ప్రభుత్వానికి తెలియజేస్తూ లేఖలు రాస్తూ, గ్రామాల్లో ఉన్న ప్రజా సమస్యలన్నిటి పైన పోరాటం చేసేది పూలే అంబేద్కర్ ఆశయ పోరాట సమితి. రాష్ట్ర కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పూలే అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఈదురు వీర పాపయ్య కొత్త రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఇందులో భాగంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తుంగతుర్తి నియోజక వర్గానికి చెందిన హై కోర్టు అడ్వకేట్ నక్కల సురేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శతకోటి వెంకన్న, కోశాధికారిగా ఏతాకుల యాదగిరిని నియమించి పత్రిక ప్రకటన చేయడమైనది. రాబోయే కాలంలో పూలే అంబేద్కర్ ఆశయ పోరాట సమితి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పైన ప్రతి సమస్యను స్పందిస్తూ ప్రజలకు మేలు జరిగే విధంగా ఈ సంస్థ పనిచేస్తుందని పార్టీలకు అతీతంగా అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేసి అన్ని మండలాలలో గ్రామాలలో పెద్ద స్థాయిలో అంబేద్కర్ కమిటీలు ఏర్పాటు న పేదల సమస్యలపై పోరాటం చేపట్టి పని చేస్తుందని, కొత్తగా ఎన్నికైన పూలే అంబేద్కర్ ఆశయ సమితి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ నక్కల మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో దూరపల్లి వెంకన్న దాసరి బిక్షం పద్మ సరస్వతి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలి




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాకు కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని బిసి హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ, కొండ లక్ష్మణ్ బాపూజీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాంకిడి గ్రామంలో జన్మించి, మంత్రి స్థాయికి ఎదిగిన వ్యక్తి అని, దేశ స్వాతంత్ర్య ఉద్యమం నుండి తెలంగాణ రాష్ట్ర సాధన తొలిదశ, మలిదశ ఉద్యమాల్లో పాల్గొని, రాష్ట్ర ఆకాంక్షను కేంద్ర ప్రభుత్వానికి ఎలుగెత్తి చాటిన ఉద్యమ కారుడు కొండ లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. కొండ లక్ష్మణ్ బాపూజీ తన సొంత ఇంటిని అప్పటి టిఆర్ఎస్ ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి ఇచ్చిన వ్యక్తి అని, ఆయనకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం సరియైన గుర్తింపు ఇవ్వకపోవడం అంటే ఇది పూర్తిగా బిసి ల పట్ల బిఆర్ఎస్ ప్రభుత్వం చూపిన వివక్షగా భావిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేంతవరకు ఏ పదవి చేపట్టనని, తన మంత్రి పదవికి రాజీనామా చేసిన ఉద్యమ నాయకుడు కొండ లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. రాష్ట్రంలో మొట్టమొదటగా బీసీ సంఘం స్థాపించి, బీసీ రాజ్యాధికారం ఉద్యమాన్ని నడిపిన బీసీ వాది అని తెలిపారు. కొండ లక్ష్మణ్ బాపూజీకి సరైన గుర్తింపు దక్కాలంటే, జిల్లాకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని బీసీ కులాలను కలుపుకొని, రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్, నాయకులు తులా మధుసూదన్, గజ్జెల్లి వెంకన్న, అక్కల రమేష్ వర్మ, నల్ల నాగేంద్రప్రసాద్, శ్రీపతి రాములు, శాఖపురం భీమ్ సేన్, కీర్తి భక్షపతి, బోర శేఖర్, కొంతం రాజు, చంద్రగిరి చంద్రమౌళి, అంకం సతీష్, ఆరెందుల రాజేశం, బండ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మూకుమ్మడిగా తనిఖీలు



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండలములోని పలు విత్తన పురుగుమందుల దుకాణాలను అధికారులు ముకుమ్మడిగా తనిఖీలు చేశారు. మాక్లూర్ కేంద్రములోని లక్ష్మి నరసింహ, గ్రోమార్, మానిక్ బండార్ చెక్క వద్దగల, సుధాకర్ ఫర్టిలైజర్ సీడ్స్ అండ్ ఫెస్టిసైడ్, దుకాణాలను మాక్లూర్ మండల తహసీల్దార్ షబ్బీర్, ఎస్ ఐ సుదీర్ రావు, మండల వ్యవసాయ అధికారి పి.పద్మ కలిసి ముకుమ్మడిగా తనిఖీలు చేశారు. విత్తనాలు, పురుగుమందులు నిలువఉంచిన గోదాములను, పూర్తిగా తనిఖీ చేసి, అమ్మకాల పట్టిక, బిల్లులు సక్రమంగా ఉన్నాయి లేనిది, తనిఖీ చేశారు కాలంచెల్లినమందులు, విత్తనాలు, రైతన్నలకు అమ్మకూడదని, చట్టరీత్యా కటిన చర్యలు యుంటాయని, విత్తనాలు, పురుగుమందుల దుకాణం యజమానులకు తెలియ జేశారు. ఈ దుకాణు దారులకు లైసెన్సులు యున్నై, లేదా అని స్కున్నంగా పరిశీలించారు.

## శివాజీనగర్ పాఠశాలలో పనులను పరిశీలించిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శివాజీనగర్ లో గల ప్రభుత్వ ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న పనులను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం పరిశీలించారు. ఐదు తరగతుల వరకు కొనసాగుతున్న ఈ పాఠశాలలో తరగతి గదులను పరిశీలించి విద్యార్థులు సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. నీటి వసతిని పెంపొందించేందుకు వీలుగా చేపడుతున్న పనుల నాణ్యతను తనిఖీ చేశారు. మరో నాలుగు రోజులలో బడులు పునః ప్రారంభం కానున్న దృష్ట్యా పనులను వేగవంతంగా జరిపించాలని అధికారులను ఆదేశించారు. అత్యవసరంగా చేపట్టాల్సిన పనులను గుర్తించి, యుద్ధప్రాతిపదికన వాటిని పూర్తి చేయాలన్నారు. అనవసరమైన పనులను సైతం చేపట్టి నిధులను వృధా చేయరాదని, అలాంటి వాటికి బిల్లులు మంజూరు కావని స్పష్టం చేశారు. పాఠశాల ఆవరణను చక్కగా శుభ్రం చేయించి విద్యార్థులకు వివిధ రకాల ఆటలు ఆడుకునేందుకు క్రీడా మైదానంగా వినియోగించాలని, దీనివల్ల పాములు, ఇతర విష పురుగులు వంటి వాటి బెడద కూడా నివారించబడుతుందని అన్నారు. కలెక్టర్ వెంట ఈ.ఈ దేవిదాస్, ఏ.ఈ ఉదయ్ కిరణ్ తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో బడిబాట

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి






ఎడపల్లి మండలంలో గల అంగన్వాడీ కేంద్రాలలో అంగన్వాడీ బడిబాట కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈమేరకు జాన్కంపేట్ గ్రామంలో నిర్వహించే బడిబాట కార్యక్రమానికి ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ విజయ రాణి హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...బడిబాట కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం మూడు సంవత్సరాల వచ్చిన పిల్లలను 3 నుంచి 5సంవత్సరాల వరకు అంగన్వాడీ కేంద్రంలో నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ తరగతులు నిర్వహించడం జరుగుతాయని ఆవయస్సు గల పిల్లలందరినీ కూడా అంగన్వాడీ కేంద్రానికి పంపించవలసిందిగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఐదు సంవత్సరాల నిండిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్యం బడిలోనే ఉండాలి



టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె బాల్యం బడిలోనే ఉండాలని తెలుగు పండిట్ శైలజ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గడప గడపకు తిరిగి బడి ఈడు వయస్సు పిల్లలందరు బడిలోనే ఉండాలని కోరారు. అమ్మ లాంటి ప్రేమను పంచే ప్రభుత్వ బడిలో చేరాలని కోరారు. లక్షలు ఖర్చు చేసి బాలల భవిష్యత్ ను కొల్పోవద్దని ఆడుతూ పాడుతూ ఎదగాల్సిన బాల్యం లో అవాంతరాలు ఉండవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందీ పండి శోభ రాణి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
08-06-2023




# 'సమన్వయం, సమిష్టి కృషితో ఎన్నికలు విజయవంతం

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హర్షం**

**వచ్చే సోమవారం నుంచి ప్రజావాణి పున: ప్రారంభం**

**ఎన్నికలు,పోలింగ్ ,కౌంటింగ్ నిర్వహణలో భాగస్వాములైన అధికారులను, అనధికారులను, జిల్లా ప్రజలను, పాత్రికేయులను అభినందించిన జిల్లా కలెక్టర్**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి(బైండ్ల లక్ష్మణ్ )





స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిందిందన్నారు.పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హర్షం వ్యక్తం చేశారు.పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన మార్చి 16 నుండి జూన్6 ఎన్నికల పోలింగ్ ,కౌంటింగ్,ఎన్నికలకోడ్ ముగిసే వరకు ఎన్నికల నిర్వహణలో జిల్లా ప్రజల సహాయ,సహకారాలు భాగస్వామ్యం మరువలేనిదని ఆయన పేర్కొన్నారు.ఎన్నికల పోలింగ్ , కౌంటింగ్ ప్రశాంతంగా,సజావుగా,నిష్పక్షపాతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు.మన జిల్లాలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతా వరణంలో ఎన్నికల పోలింగ్,కౌంటింగ్ నిర్వహించడం చాలా సంతోషమని అన్నారు.పోలింగ్ సమయం ఉదయం 7 నుండి సాయంత్రం 06 ఎన్నికల క గంటల వరకే అయినప్పటికీ ఓటర్లు పెద్ద ఎత్తున ఎండలను సైతం లెక్కచేయక ఓటు హక్కు వినియో గించు కోవడంలో చైతన్యం చాటారని,అందువల్ల గత పార్లమెంటు ఎన్నికల కంటే దాదాపు 04% శాతం అధికంగా పోలింగ్ నమోదు జరిగిందని తెలిపారు.ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధి కారులను,అనధి కారులను,జిల్లా ప్రజలను, పాత్రికేయులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అభినందించారు.యధావిధిగా ప్రజావాణి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిలిచిపోయిన ప్రజావాణి కార్యక్రమం వచ్చే సోమవారం నుంచి యధావిధిగా కొనసాగుతుందన్నారు.ఎన్నికల కోడ్ ముగి యడంతో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ఇకపై ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజలు నేరుగా వచ్చి తమ తమ సమస్యల్ని అన్నారు.ప్రజల నుంచి వచ్చిన వివిధ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తా మన్నారు.ఈ అవకాశాన్ని మెదక్ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నీ ట్ విద్యార్థిని సత్కరించిన కాంగ్రెస్ నాయకులు....



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామానికి చెందిన త బస్సు య్ నీట్ పరీక్షలో 591 మార్కులు సాధించడంతో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. గ్రామానికి చెందిన అమ్మాయి కి వైద్య విద్యలో సీట్ రావడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంత్రి గణేష్, నాయకులు ఉద్దెర హనుమాన్లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, నాయకులు సాయిలు, విట్టల్ రెడ్డి, రఫీక్, అలిబిన్ అబ్దుల్లా, అఫ్రోజ్, తదితరులు, పాల్గొన్నారు.

## నీ ట్ లో 547 ర్యాంకు సాధించిన గురుడు సాయి కీర్తి క్

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



బాన్సువాడ పట్టణానికి చెందిన గురుడు అంబాజీ ఆర్టీసీ కండక్టర్, శృంగా ర్ హెయిర్ స్టైల్ దుకాణం యజమాని ఏకైక పుత్రుడు గురుడు సాయి కీర్తి క్ నీ ట్ పరీక్షలో 547 ర్యాంకు సాధించాడు. గురుడు సాయి కీర్తి క్ పూర్వ ప్రాథమిక విద్య శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో, ప్రాథమిక విద్య కొత్త మోడల్ స్కూల్ పాఠశాలలో, ఇంటర్మీడియట్ శ్రీ చైతన్య కాలేజ్ హైదరాబాదులో చదివి నీ ట్ లో 547 ర్యాంకు సాధించినట్లు విద్యార్థి తల్లి దండ్రులు పేర్కొన్నారు. నీ ట్ పరీక్షలో ఉత్తమ ఫలితం సాధించడం పట్ల తల్లి దండ్రులు గురుడు అంబాజీ దంపతులు హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్ తినిపించి సంతోషాన్ని పంచుకున్నారు. బాన్సువాడ పట్టణానికి చెందిన విద్యార్థి నీ ట్ లో 547 ర్యాంకు సాధించడం గర్వించదగ్గ విషయమని పలువురు విద్యావేత్తలు పేర్కొన్నారు.

## రక్తదాన శిబిరాలు నిర్వహించండి



**డిసిపి కి వినతి పత్రం**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని మంచిర్యాల పట్టణం లో ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకులో వేసవికాలం కావడంతో రక్త నిల్వలు పూర్తిగా తగ్గాయని, దీంతో తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు మృత్యువుతో పోరాడుతున్నారని, రక్తదాన శిబిరాలు నిర్వహించాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ఐపీఎస్ కు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం వేసవికాలం మండుతున్న ఎండల కారణంగా రక్తదాన శిబిరాల నిర్వాహకులు, స్వచ్ఛంద రక్తదాతలు ముందుకు రాకపోవడంతో రక్త నిధి కేంద్రంలో నిలువలు పూర్తిగా అట్టడుగు స్థాయి చేరుకున్నాయని తెలిపారు. సానుకూలంగా స్పందించిన డిసిపి రక్తం శిబిరాలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారన్నారు. అనంతరం సొసైటీ ఆధ్వర్యంలో డిసిపి ని శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందూరి మహేందర్, జిల్లా కోశాధికారి కే సత్యపాల్ రెడ్డి, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు కాసర్ల శ్రీనివాస్, చుంచు శంకర్ వర్మ, ఎడ్ల కిషన్, సొసైటీ జీవితకాల సభ్యుడు కాసర్ల రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి



టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె పరిసరాల పరిశుభ్రత పాటించాలనీ ఏ యన్ యం పద్మ కుమారి అన్నారు శుక్రవారం మండల కేంద్రం లోని యస్సీ కాలనీలో పలు విధులను పరిశీలించిన ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలనీ వాడి పడేసిన కొబ్బరి బొండాలు ప్లాస్టిక్ వస్తువులు బాటిళ్లను లేకుండా తొలగించి ప్రతి వారం లో ఒక్క రోజు నీటి తొట్లు అర బెట్టాలని కోరారు ఇంటి లో వాడిన నీటిని బజారులోకి రానియ వద్దని నీటి నిల్వలు లేకుండా చూడాలని తెలిపారు మురుగు నీటి నిల్వల తో ఈగలు దోమలు చేరి రోగాల బారిన పడతారని ఎప్పటి కప్పుడు మురుగు నీటిని తొలగించాలని కోరారు ఈ కార్యక్రమం లో ఆశ కార్యకర్త డి లక్ష్మి పాల్గొన్నారు

## (టి.ఎస్.పి) ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులుగా మావురం శ్రీకాంత్ నియామకం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



టిఎస్పి తెలంగాణ స్టూడెంట్ పరిషత్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులుగా మావురం శ్రీకాంత్ ను తెలంగాణ స్టూడెంట్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు భారీ అశోక్ ఏకగ్రీవంగా ఏనుకున్నట్లు నియామక పత్రాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడతూ నాపై నమ్మకంతో టి.ఎస్.పి తెలంగాణ స్టూడెంట్ పరిషత్ జిల్లా అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు భారీ అశోక్ కుమార్ యాదవ్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఉమ్మడి నిజామాబాద్ జిల్లా విద్యారంగ సమస్యలను పరిష్కారం దిశగా మరియు ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ అలాగే భవిష్యత్తులో రాష్ట్ర కమిటీ ఏ పిలుపు ఇచ్చిన ముందుండి ఏ విధంగా పోరాటం చేశామో అదే స్ఫూర్తితో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని విద్యా రంగ సమస్యలపై మరియు విద్యార్థులకు పట్టిపీడిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు మరియూ కళాశాలలో అధిక ఫీజు వసూలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా విద్య తెలియజేస్తూ విద్యార్థుల సమస్యలు పరిష్కారం దిశగా పనిచేస్తాను.నాపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించిన భారీ అశోక్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు ఆయన తెలిపారు.

## ఎంపీగా ఓడినా ప్రజల కోసం పనిచేస్తా.. ప్రజాక్షేత్రంలోనే ఉంటా

**ఆరు గ్యారంటీలు అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..**

**పట్నం సునీత మహేందర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్‌పల్లి



కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని వికారాబాద్ జెడ్పి చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కూకట్పల్లి నియోజకవర్గం చెందిన పలువురు నాయకులు కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో సునీత మహేందర్ రెడ్డిని కలిశారు. కాంగ్రెస్ అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి తనకు మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం కల్పించారని వారికి నేను రుణపడి ఉంటానని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులే వారి ఓట్లు బిజెపికి వేయించారని అందు మూలంగానే తాను పరాజయం పాలయానని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో డిపాజిట్ రాని బిజెపి ఎలా గెలుపొందుతుందని అన్నారు. ఇక బిఆర్ఎస్ శకం ముగిసిపోయిందని ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే మేలు జరుగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరుల కుటుంబాలను ఆదుకుంటారని అన్నారు. ఉద్యమంలో పోరాటం చేసిన ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీల హామీని నిలబెట్టుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. తాను ఎంపీగా ఓడిపోయినప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటాను . ప్రజల సమస్యల కోసం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ. ప్రజలకు సేవ చేస్తూ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. నిరుపేదలకు న్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై బిజెపి, బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం తగదన్నారు. ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ప్రజలకు సేవ చేస్తానని, ఈ సందర్భంగా తెలిపారు, కార్యక్రమంలో పాల్గొన్నవారు డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, కే రమేష్, రజిత ,జోజమ్మ, అరవింద్ రెడ్డి ,మేకల మైకల్ ,అబ్దుల్ బాకీ, శేఖర్ ఎక్స్ కౌన్సిలర్ ,శైలేష్ యాదవ్, పొడుగు అప్పారావు, ఫణి కుమార్, మాజీ అధ్యక్షుడు రాజేందర్, ఆసిఫ్ ,బాబ్జి కుమార్, బచ్చు మల్లి, రవికుమార్, నితీష్ గౌడ్, లుంగీ రాజు, సంధ్య , సుందరి, లక్ష్మీ అరవింద, సాయి తేజ గౌడ్ పొన్నం, రేణుక, విజయలక్ష్మి ,సుకన్య, తదితరులు మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి నివాసంలో కలిశారు.

## జూన్ 10 నుంచి ఎంసీ హెచ్ ఆస్పత్రిలో రోగులకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రస్తుత భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన భవనం నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం 37.50 కోట్లు మంజూరు చేసింది నూతన భవన నిర్మాణం చేపట్టేందుకు ప్రస్తుతం ఉన్న ఏరియా ఆసుపత్రి భవనం కూల్చివేస్తున్న సందర్భంగా ఏరియా ఆసుపత్రిలో అందుతున్న సేవలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మాతా శిశు ఆరోగ్య కేంద్రం తోపాటు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉర్దూ మీడియం భవనంలోకి మార్చడం అయినట్లు, ఈనెల 10 నుంచి కొత్తగా ఎంపిక చేసిన భవనంలో రోగులకు వైద్య సేవలు అందించను న్నట్లు బాన్సువాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ పి శ్రీనివాస్ ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో దయాలసిస్, ఫార్మసీ, అన్ని రకాల ఔట్ పేషెంట్ సేవలు, ల్యాబ్ సేవలు, ఎక్స్రేస్ సేవలు, కిచెన్ సేవలు అందుబాటులో ఉంటాయని అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉర్దూ మీడియం భవనంలో ఇన్ పేషంట్ విభాగాలు పురుషులకు, స్త్రీలకు, ఏఆర్టి సేవలు, అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఏరియా ఆసుపత్రి పాత భవనంలో పోస్టుమార్టం, లాండ్రీ సేవలు, అందుబాటులో ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులు గమనించి, అర్థం చేసుకొని, సహకరించాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ అభివృద్ధి అంటే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని,గత ప్రభుత్వం చేసిన తప్పులకు ఎదురు నిలబడ్డ ఒకే ఒక్క వ్యక్తి రాజగోపాల్ రెడ్డి, భువనగిరి నియోజకవర్గం నుండి చామల కిరణ్ కుమార్ రెడ్డిని ముందుండి భారీ మెజారిటీతో గెలిపించిన నాయకుడని తెలిపారు.త్వరలో ఏర్పడే మంత్రివర్గంలో రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నీరు లేక బాధ పడుతున్న గిరిజన తండాలో బోరు వేయించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండలం వాచ్యతండా గ్రామ పంచాయితీ పరిధిలో గిరిజనులకు నీరు లేక పోవటంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.విషయం తెలుసుకున్న మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన ఎమ్మెల్యే నిధులతో బోరు వేయించి మోటారు బిగించడం జరిగింది.పలువురు గిరిజన వాసులు మాట్లాడుతూ అభివృద్ధి బాటలో ముందుండే నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని అన్నారు.త్వరలో ఏర్పడే మంత్రివర్గం లో రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వాంకుడోతు సుధాకర్, గోట్య,రాజు,రఘు,జగ్రం,యువజన కాంగ్రెస్ మండల నాయకులు నాతి లక్ష్మణ్ గౌడ్, శ్రీను, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో శుక్రవారం జరిగిన జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పై, అభివృద్ధి పనులపై ఆయన చర్చించారు. అనంతరం జడ్పీ చైర్మన్, జిల్లా పరిషత్ ఉన్నతాధికారులు, జిల్లా పరిషత్ సమావేశానికి విచ్చేసిన బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ శోభ రాజు, అధికారులు, పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

విద్యుత్ వినియోగదారులకు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ ఎస్ టి మల్లేశం శుక్రవారం ప్రకటనలో తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, 33/11కేవి అందుగులపేట విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మతులు చేస్తున్నందున శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. పట్టణంలోని సింగరేణి ఏరియా జిఎం కార్యాలయం, యాపల్, కేకే 2, ఊరు మందమర్రి, టోల్ ప్లాజా, మార్కెట్, దీపక్ నగర్, శ్రీపతి నగర్, దొరల బంగ్లా, పాలచెట్టు, కాళీ క్యాంప్, పులి మడుగు, అందుగులపేట, కోటేశ్వరరావు పల్లె, బొక్కలగుట్ట తదితర విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని,అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
08-06-2023
5

# సమస్యల నిలయంగా కాసిపేట గనుల

## గుంతలమయంగా గనుల రహదారులు..పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్న కార్మికులు





రెస్ట్ హాళ్లు, బైక్ షెడ్ కొరత

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:** సింగరేణి మందమర్రి ఏరియాలోని అన్ని గనులు కోల్ బెల్ట్ ఏరియాలకు అందుబాటులో ఉండగా, కేవలం కాసీపేట-1, కాసీపేట-1ఏ, కాసీపేట-2 గనులు కోల్ బెల్ట్ ఏరియాలకు దూరంగా ఉన్నాయి. దీంతో ఆయా గనులలో పని చేస్తున్న కార్మికులు పలు సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా కాసీపేట కార్మికుల కొరకు యాజమాన్యం సోమగూడెం భరత్ కాలనీలోని క్వార్టర్లు అందుబాటులో ఉంచగా, అందులో కొన్ని కార్మికులకు కేటాయించగా, మరికొన్ని కార్మికేతరుల కబ్జాలో ఉండడంతో క్వార్టర్లు కావలసిన కార్మికులు తమకు భరత్ కాలనీ క్వార్టర్లు దొరకడం లేదని లబోదిబోమంటున్నారు. అంతేకాకుండా ఆ గనులు కోల్ బెల్ట్ ఏరియాలకు దూరంగా ఉండటంతో కార్మికులు వారి విధులు నిర్వహించేందుకు మూడు బదిలీలలో ఆ గనులకు వెళ్లడానికి రహదారి సైతం పూర్తిగా అనుకూలంగా లేకపోవడంతో ప్రతిరోజు కార్మికులు నరకయాతన పడుతున్నారు. ముఖ్యంగా సోమగూడెం నుండి కాసీపేట 1, 2 ఇంక్లైన్ లకు వెళ్లే రహదారి పై దేవపూర్ సిమెంట్ ఫ్యాక్టరీ, ప్రభుత్వ, సింగరేణి తరపున భారీ వాహనాలు పోతుండడంతో, ఆ రహదారి మొత్తం చిందరవందరగా, గుంతల మయంగా మారింది. ఆ రోడ్డు వెంట సెకండ్ షిఫ్ట్ చేసిన కార్మికులు, రాత్రి షిఫ్ట్ కు వచ్చే కార్మికులు రాత్రి 10 గంటల తర్వాత రావడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. గతంలో రాత్రి షిఫ్ట్ లో ప్రమాదాలు జరిగిన దాఖలాలు సైతం కలవు.

### కొత్త రహదారి సైతం చీకటి మయం

మందమర్రి నుండి కాసీపేట గనులకు రావడానికి కేకే ఓసిపి పక్కనుండి కొత్త రహదారిని సైతం సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేసింది. ఆ రహదారి వెంబడి వీధి దీపాలు లేకపోవడంతో రాత్రివేళ విధులకు హాజరైయ్యే కార్మికుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. అంతేకాకుండా చీకటి మాయమే కాకుండా, రహదారి వెంబడి తుమ్మ చెట్లు సైతం ఉండడంతో పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. ప్రతిపక్ష యూనియన్లు వినతి పత్రాలు ఇచ్చిన యాజమాన్యం పట్టించుకోకపోవడం, గెలిచిన యూనియన్లు స్పందించకపోవడంతో ఏమి చేయాలో కార్మికులకు అంత చిక్కడం లేదు. రహదారి వేసిన యాజ మాన్యం రహదారి వెంబడి వీధి దీపాలు ఏర్పాటు చేయకపోవడంతో కార్మికులు పెదవి విరుస్తున్నారు. ఎన్నికలవేళ ఓట్లు కావాలని అడిగే నాయకులు ఎన్నికల తర్వాత ఎందుకు తమ సమస్యలను పట్టించుకోవడం లేదని, అసలు యూనియన్ నాయకులు ఈ రహదారి వెంట విధులకు వస్తున్నారా, లేదా ఇంటి నుండే మాస్టర్లు పడి వెళుతున్నారా అని కార్మికులు గుసగుసలాడుకుంటున్నారు.

### గుంతలమయం గని రహదారులు

సోమగూడెం భరత్ కాలనీలోని క్వార్టర్లు పూర్తిస్థాయిలో లభించకపోవడంతో బెల్లంపల్లి నుండి వచ్చే కార్మికులు సోమగూడం నుండి కాసీపేట గనులకు ప్రతిరోజు విధులు నిర్వహిస్తున్నారు. సోమగూడెం నుండి కాసీపేట గనులకు విధులకు రావడం అంటేనే నరకప్రాయమని కార్మికులు అభిప్రాయం పడుతున్నారు. విధులు నిర్వహించడం ఒక వంతు అయితే గనికి రాకపోకలు నిర్వహించడం ఒక వంతు అవుతుందని కార్మికుల వాపోతున్నారు. ముఖ్యంగా సోమగూడెం టోల్ గేట్ నుండి కాసీపేట చర్చి వరకు రహదారి గుంతల మయంగా మారడంతో రాత్రివేళ వయస్సు మీద పడిన కార్మికులు ద్విచక్ర వాహనలపై ప్రయాణం చేసేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలోనూ ఈ రహదారి వెంట విధుల నిమిత్తం వచ్చే కార్మికులు ప్రమాదాలకు గురైన సంఘటనలు సైతం కలవు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం లేదా ప్రభుత్వ అధికారులు, దేవాపూర్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం కానీ స్పందించి, రహదారిని బాగు చేయించాలని పలువురు కార్మికులు కోరుకుంటున్నారు.

### రెస్ట్ హాళ్లు, బైక్ షెడ్ కొరత

కాసీపేట-1,2 గని కార్మికుల సంఖ్యకు అనుగుణంగా ఇప్పటివరకు రెస్ట్ హాల్స్ నిర్మించకపోవడం గమనార్హం. హెల్మెట్ పెట్టుకొని రావాలని ఆదేశాలు జారీ చేస్తున్న సింగరేణి యాజమాన్యం, అధికారులు వాటిని భద్రపరుచుకునేందుకు సేఫ్టీ అల్మారాలు ఏర్పాటు చేయకపోవడం ప్రధాన కొరతగా ఉన్నది. గతంలో కాసీపేట 1 గని పై కార్మికులు విధులు నిర్వహించేందుకు భూగర్భంలోనికి వెళ్లిన అనంతరం వారు సామాగ్రి భద్రపరచుకునే చెక్క పెట్టెలో నుండి కార్మికుల సెల్ ఫోన్లు, పర్సులు దొంగతనాలు జరిగిన ఘటనలు అనేకం కలవు. అదేవిధంగా కాసీపేట 2 గని పై గనికి చుట్టు ప్రహరీ గోడ లేకపోవడం, ప్రస్తుతం ఉన్న బైక్ షెడ్ దూరంగా ఉండడంతో గతంలో కార్మికుల వాహనాల నుండి దొంగలు బ్యాటరీలను సైతం దొంగలించగా, ఆ విషయాన్ని బయటికి రాకుండా యాజమాన్యం, గెలిచిన సంఘాలు జాగ్రత్త వహించాయి. పెరుగుతున్న కార్మికులకు అనుగుణంగా కాసీపేట 2 గనిపై రెస్ట్ హాళ్లు, కొత్త బైక్ షెడ్ నిర్మించాలని ప్రతిపక్ష కార్మిక సంఘాలతో పాటు గెలిచిన సంఘాలు సైతం వినతి పత్రాలు ఇచ్చిన యాజమాన్యం పట్టించుకోకపోవడంతో గెలిచిన సంఘంపై కార్మికులు గుర్రుగా ఉన్నారు. అదేవిధంగా కాసీపేట 1ఏ, 2 గనులపై బైకు షెడ్లను రానున్న వర్షాకాలంలో దృష్టిలో ఉంచుకొని వెంటనే నిర్మించాలని, బ్యాంక్ హెడ్ పైన సర్ఫేస్ ట్రామర్ల కొరకు కొద్ది మొత్తంలో తూతూ మంత్రంగా కాకుండా పూర్తిగా పెద్దగా బ్యాంక్ హెడ్ షెడ్ నిర్మించాలని పలువురు కార్మికులు కోరుకుంటున్నారు.

## ధాన్యం డబ్బుల కోసం సహకార సంఘంకు తాళం వేసిన అన్నదాతలు



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:** బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలం సహకార సంఘంలో ధాన్యం డబ్బులు పెద్ద ఎత్తున గోల్మాల్ అయినట్లు ఆరోపణలు వచ్చినప్పటికీ, పౌరసరఫరాల శాఖ అధికారులు కాసులకు కక్కుర్తి పడి ఎత్తోండ సహకార సంఘం కు అండగా నిలిచారు. ప్రస్తుతం రైతులకు రావాల్సిన రూ.కోటి 80 లక్షల ధాన్యం డబ్బులు అందకపోవడంతో రైతులు తమకు రావాల్సిన డబ్బులను వెంటనే చెల్లించాలంటూ ఆందోళనకు దిగారు. గత కొన్ని రోజులుగా సహకార సంఘం సిబ్బంది, పాలకులు చేస్తున్న నిర్లక్ష్యానికి నిరసిస్తూ శుక్రవారం రైతులు సహకార సంఘమునకు తాళం వేశారు. రైతులు తెలిపిన వివరాల ప్రకారం ఎత్తోండ సహకార సంఘం పరిధిలోని 114 మంది రైతులు ఏసంగి పండించిన పంటను ఎత్తొండ సహకార సంఘానికి ఇచ్చి రెండు నెలలు కావస్తున్నా ఇంకా తమకు రావాల్సిన డబ్బులు రూ.కోటి 80 లక్షలను ఇవ్వడం లేదంటూ సహకారం సంఘానికి తాళం వేసి తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న తాసిల్దార్ సునీత, ఏవో శ్రీనివాసరావు రైతులతో మాట్లాడి రైతులను సముదాయించారు. డబ్బులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంఘం కార్యదర్శి అందుబాటు లేకపోవడంతో వచ్చిన వెంటనే తాసిల్దార్ కార్యాలయానికి రావాలని సంఘం సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎత్తోండ గ్రామ రైతులు, తదితరులు, పాల్గొన్నారు.


## పాఠశాలల పనులు త్వరగా పూర్తి చేయాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**



పాఠశాలలు తిరిగి ప్రారంభం కావడానికి సమయం దగ్గర పడుతుండటంతో ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిర్మాణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ సూచించారు. శుక్రవారం ఆయన మండలంలోని శంకర్ పల్లి, చిర్రకుంట, పొన్నారం గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలను సందర్శించి, పాఠశాలలో నిర్వహిస్తున్న పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని పులుమడుగు గ్రామపంచాయతీలో పాఠశాల నుండి ర్యాలీ తీసి, గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు సైతం బడిబాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఎస్వీ టెంపుల్ ఏరియా, కేకే 5 ఫిల్టర్ బెడ్ ప్రాంతంలో పర్యటించి, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాల్సిందిగా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఏపిఎం, విఓ లీడర్లు, ప్రభుత్వ పాఠశాల సిబ్బంది, మెప్మా ఆర్పి లు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ



### అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు

**టైమ్స్ అఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి ( బైండ్ల లక్ష్మణ్ )** జూన్ 9న జరుగనున్న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను నిబంధనల ప్రకారం పక్కగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రూప్ 1 పరీక్షను ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి ప్రశ్నా పత్రాలు, తిరిగి పరీక్షా కేంద్రం నుండి జవాబు పత్రాలు రిసెప్షన్ సెంటర్‌కు తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, స్ట్రాంగ్ రూమ్ నుంచి పోలీస్ బందోబస్తుతో తీసుకొని వెళ్ళి పరీక్షా కేంద్రాల్లోని లైజనింగ్ అధికారులకు అందజేయాలని, రిసెప్షన్ సెంటర్ లో టి.జి.ఎస్.పి.ఎస్.సి. అధికారులకు అందజేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రం పరిసరాలు 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రం సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను పూర్తిస్థాయిలో మూసివేయాలని ఆయన సూచించారు. అభ్యర్థులు పరీక్షల కేంద్రానికి సమయనికి చేరుకోవాలని, పరీక్ష కేంద్రంలోకి ఫోన్ అనుమతి లేదన్నారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా 10 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా పది పరీక్షా కేంద్రాలలో 3,926 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మశ్రీ, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతినిధి రోహిత్, జేఎన్టీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ వంశీకృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ పట్టణంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం

### మధ్యాహ్నం 1.00 గంటల నుంచి 5 గంటల వరకు కరెంట్ సరఫరా నిలిపివేత

### మెదక్ ట్రాన్స్కో ఏడీఈ మోహన్‌బాబు

**టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి( బైండ్ల లక్ష్మణ్ )** మెదక్ జిల్లా కేంద్రంలోని 33/11 కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు, తదితర కరెంట్ పనులు చేయనున్న నేపథ్యంలో మెదక్ పట్టణంతో పాటు ఐ డి ఓ సి ,ఎస్ పి, ఆఫీసు, ఔరంగాబాద్, ఆసులపల్లి విలెజ్ కు శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మెదక్ ట్రాన్స్కో ఏడీఈ మోహన్‌బాబు, మెదక్ పట్టణ ట్రాన్స్కో ఏఈ జావేద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు శనివారం మధ్యాహ్నం 1.00 గంటల నుంచి 5 గంటల వరకు మెదక్ పట్టణంలో కరెంట్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏడీఈ, ఏఈలు పేర్కొన్నారు. ఈ విషయంలో మెదక్ పట్టణ ప్రజలు తమకు సహకరించాలని ఏడీఈ మోహన్‌బాబు, ఏఈ జావేద్ కోరారు.

## మెదక్ జిల్లా కోర్ట్‌లో జాతీయ లోక్ అదాలత్

### జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్,

### పి.లక్ష్మి శారద న్యాయస్థానముల సముదాయము కోర్ట్ కాంప్లెక్స్ మెదక్.

**టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతీనిధి (బైండ్ల లక్ష్మణ్ )** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, మెదక్ శ్రీమతి పి.లక్ష్మి శారద గారి అధ్యక్షతన 08.06.2024న పెండింగ్ కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లా కోర్టు,మెదక్ ప్రాంగణంలో నిర్వ హించ బడుతుందని శ్రీ..జితేందర్ గారు సెక్రెటరీ, మరియు సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, మెదక్ గారు ఒక ప్రకటన ద్వారా తెలియచేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్, మెదక్ జిల్లాలోని అన్ని కోర్టులలో నిర్వహించబడుతుంది. ఇట్టి లోక్ అదాలత్ లో ప్రజలు మరియు కక్షి దారులు తమ పెండింగ్ లో ఉన్న రాజీ చేసుకునే అవకాశం ఉన్న కేసులలో రాజీ కుదుర్చుకుని కేసులను సత్వరంగా రాజీ కుదుర్చుకోవాలని కోరారు మరియు జాతీయ లోక్ అదాలత్‌లో తమ కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని అభ్యర్థించారు. లోక్ అదాలత్ లో ఎక్కువ మొత్తంలో కేసులను రాజీ కుదుర్చుకుని లోక్ అదాలత్ ని విజయవంతం చేయాలని ప్రజలను కోరారు.

## ఘనంగా సీనియర్ పాత్రికేయులు దాదే వెంకట్ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ పాత్రికేయుల బృందం..

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



కూకట్ పల్లి సీనియర్ పాత్రికేయ మిత్రులు దాదే వెంకట్ పుట్టినరోజు సందర్భంగా భాగ్యనగర్ లో సీనియర్ పాత్రికేయుల సమక్షంలో కేక్ కట్ చేయించి, శాలువతో సత్కరించి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి సీనియర్ పాత్రికేయ మిత్రులు దాసరి రాహుల్ ప్రదీప్, గింజుపల్లి వేణు, తెల్ల హరికృష్ణ, ఎడ్ల రంజిత్, రిషి రాజు, మారుతి సాగర్, అనిల్, సత్య, శ్రీధర్ తదితరులు పాల్గొని ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు, ఈ సందర్భంగా పాత్రికేయ మిత్రులు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు వెంకట్ మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ భవిష్యత్తులో మరింత ఉన్నతమైన స్థానంలో ఉండాలని కోరుకుంటున్నామని తెలియజేశారు...


## అంత్యక్రియలకు రూ.5000 ఆర్థిక సాయం

### మానవత్వం చాటుకున్న మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్



**టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి( బైండ్ల లక్ష్మణ్ ):** మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో కాకి ఎల్లయ్య వయసు 60 సంవత్సరాలు గత కొన్ని రోజులుగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఈరోజు మరణించడం జరిగింది. వారికి ఒక కొడుకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారిది నిరుపేద కుటుంబం కావడం గత కొన్ని రోజులుగా గ్రామపంచాయతీలో పరిశుభ్ర కార్మికునిగా పనిచేయడంతో వారిని నిరుపేద కుటుంబం కావడంతో అదే గ్రామానికి చెందిన తాజా మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్ వారి అంత్యక్రియలకు 5000 రూపాయలు ఆర్థిక సాయం కుమారునికి అందజేశారు చేశారు ఈ కార్యక్రమంలో కాకి శ్రీనివాస్, మాజీవాడ మెంబర్ కోతి రాములు,తదితరులు పాల్గొన్నార

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం





**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని బీసీ కాలనీ గుట్ట వద్ద గుర్తు తెలియని మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో ఉండి కలకలం రేపుతుంది. స్థానికుల సమాచారం మేరకు కుళ్ళిపోయిన స్థితిలో ఉన్న మృతదేహాన్ని సూచి స్థానికులు మండల పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న రామయంపేట ఎస్ఐ రంజిత్ విచారణ చేపట్టారు. మృతుడి వంటిపై బ్లాక్ జిన్ పాయింట్, ఆరెంజ్ కలర్ టీషర్టు ధరించి ఉన్నాడని ఎస్సై రంజిత్ తెలిపాడు. ఎవరైనా గుర్తిస్తే ఎవరైనా తప్పిపోయినట్టు సమాచారం ఇస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

# ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసులకు సేవా పతకాలు

**భవిష్యత్తులో మరిన్ని పతకాలను సాధించాలి**

**సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్.,**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్‌లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో విధినిర్వహణలో ఉత్తమ సేవలను కనబరిచిన పోలీసు సిబ్బంది సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్., చేతులమీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్., మాట్లాడుతూ..ముందుగా సేవా పతకాలను అందుకున్న పోలీస్ సిబ్బందిని అభినందించారు. ప్రజా రక్షణ, విధి నిర్వహణలో అసమాన్యమైన ప్రతిభను కనబరిచిన పోలీస్ సిబ్బందిని గుర్తించడానికి ప్రతీ సంవత్సరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేవా పతకాలను అందజేస్తాయన్నారు. 2023 సంవత్సరానికి గాను ఉత్తమ ప్రతిభ కనబరిచిన సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో 75 మంది పోలీస్ సిబ్బందికి పతకాలు అందజేసినట్టు తెలిపారు. వీటిలో మహోన్నత సేవా పతకాలు 3, ఉత్తమ సేవా పతకాలు 18, సేవా పతకాలు 54 మందికి అందజేసినట్టు వివరించారు. ఈ పతకాలు అందుకున్న వారిలో కానిస్టేబుల్ నుంచి డీసీపీ ర్యాంక్ వరకూ ఉన్నారు. ఉత్తమ సేవా పతకాలు అందుకున్న వారిలో రోడ్ సేఫ్టీ డీసీపీ ఎల్ సి నాయక్, బాలానగర్ లా అండ్ ఆర్డర్ ఏసీపీ హనుమంత రావు ఉన్నారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో విధుల పట్ల అంకితభావంతో, మంచి ప్రతిభ కనబర్చి, ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలన్నారు. పోలీసు శాఖకు మంచి పేరు ప్రతిష్ఠలు వచ్చేలా విధులు నిర్వహించాలన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించి, మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు.పతకాలు అందుకోవడం వల్ల సిబ్బందిలో ఉత్సాహం పెరుగుతుందన్నారు. తోటి సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఇతర సిబ్బంది కూడా పతకాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డి. జోయెల్ డేవీస్, ఐపీఎస్., డీసీపీ క్రైమ్స్ కె. నరసింహ, డీసీపీ ఈఓడబ్ల్యూ కె. ప్రసాద్, ఉమెన్ చైల్డ్ సేఫ్టీ డీసీపీ సృజన కర్ణం, ఎస్‌బి డీసీపీ సాయిశ్రీ, డీసీపీ రోడ్ సేఫ్టీ ఎల్ సి నాయక్, ఎస్ఓటిక డీసీపీ డి. శ్రీనివాస్, ఏడీసీపీ సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ జె ఎస్‌కె షమీర్, ఇతర ఏడీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు...

# మిస్సింగ్ కేసును గంటల వ్యవధిలో చేదించిన బాలానగర్ పోలీసులు

**క్రైమ్ సిబ్బంది శ్రీనివాస్, విశాల్, కృష్ణ, యాదప్పలను ఏసీపీ అభినందించారు.**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




బాలానగర్ పోలీసుస్టేషన్ పరిధిలో గురువారం రాత్రి 8 గంటల ప్రాంతంలో పదేళ్ళ ఓ బాలుడు మిస్సింగ్ కలకలం రేపింది. సమాచారం అందుకున్న బాలానగర్ సీఐ నవీన్ కుమార్ వెంటనే స్పందించి సిబ్బందిని అప్రమత్తం చేశారు. మిస్సింగ్ కేసును గంటల వ్యవధిలోనే బాలానగర్ పోలీసులు ఛేదించారు బాలానగర్ సీఐ నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని ఏపీహెచ్ బి కాలనీ నివసితుడు ఎలిమినేటి రాజశేఖర్ రెడ్డి కుమారుడు ఎలిమినేటి కృతిక కళ్యాణ్ రెడ్డి (10), గురువారం సాయంత్రం ఆడుకుంటానని ఇంటి నుంచి వెళ్ళిన పదేళ్ళ బాలుడు కనిపించకుండా పోయాడు. దీంతో బాలుని తల్లిదండ్రులు పోలీసులకు కంప్లైంట్ చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ ఫుటేజ్ ఆధారంగా గాలింపు చేపట్టారు. సైకిల్ పై గండిమైసమ్మ వైపు వెళ్లినట్లు గ్రహించిన పోలీసులు. కేసును కొద్దీ గంటల్లో ఛేధించి, బాలుని క్షేమంగా తల్లిదండ్రులు అప్పగించారు. బాలుని కుటుంబసభ్యులు క్షేమంగా తమ కొడుకును అప్పగించినందుకు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. మిస్సింగ్ కేసును చాకచక్యంగా ఛేదించిన ఎస్ఐ అశోక్ కుమార్, ఏఎస్ఐ ఆంజనేయులు, క్రైమ్ సిబ్బంది శ్రీనివాస్, విశాల్, కృష్ణ, యాదప్ప లను బాలానగర్ ఏసీపీ అభినందించారు.

# అగ్నిపద్ ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల..

**అగ్నిపథ్ పోస్టల్ ఆవిష్కరలో కలెక్టర్ , రాహుల్ రాజ్,అధికారులు**

టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి (బైండ్ల లక్ష్మణ్)




జిల్లాలోని యువతీ యువకులకు విద్యార్థులకు నిరుద్యోగులకు తెలియజేయునది ఏమనగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్నిపత్ పథకంలో భాగంగా భారత వైమానిక దళం వారు అగ్ని వీర్ వాయు అనే పేరుతో నియామకాలను చేపట్టనున్నట్లు తెలియజేయడం జరిగింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు జిల్లా కలెక్టర్ మరియు భారత వైమానిక దళం కమాండర్ శ్రీమతి గురుప్రీత్ ఆత్వాలతో కలిసి పోస్టర్ విడుదల చేయడం జరిగింది ఈ నియామకాల్లో పాల్గొనే అభ్యర్థులు మూడో జులై 2004 నుండి 3 జనవరి 2008 మధ్య జన్మించి ఉండవలెను. మరియు వారి యొక్క దరఖాస్తులను 8 జూలై 2024 నుండి 28 జూలై 2024 వరకు **agni-pathvayu. cdac. in** వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి.

**విద్యా అర్హతలు**

సైన్స్ సబ్జెక్టు వారికి.: అభ్యర్థులు ఇంటర్మీడియట్ లేదా తత్సవాన విద్యార్హతతో గణితం భౌతిక శాస్త్రంలో మరియు ఇంగ్లీష్ చదివి ఉండాలి ఇంగ్లీషులో 50% మార్కులతో మరియు మొత్తం కలిపి 50% మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి. లేదా అభ్యర్థులు మూడు సంవత్సరాల ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ డిప్లొమా, మెకానికల్,అండ్ ఎలక్ట్రానిక్స్ ఆటోమొబైల్, కంప్యూటర్ సైన్స్, ఇన్స్ట్రుమెంట్స్ టెక్నాలజీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ,లో 50% మార్కులతో ఉండాలి.

సైన్స్ సబ్జెక్టులు కాకుండా:

ఏదైనా సబ్జెక్టులతో ఇంటర్మీడియట్ లేదా తస్మాన విద్యార్హతతో 50% మార్కులతో ఉండాలి. కావున జిల్లాలో గల యువతీ యువకులు విద్యార్థులు నిరుద్యోగులు గమనించి ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి నాగరాజు,జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్, మరియు జిల్లా ఇంటర్మీడియట్, అధికారి సత్యనారాయణ,పాల్గొన్నారు. ఏమైనా సందేహాలకు మరియు ఇతర వివరాలకు పైన ఇచ్చినటువంటి వెబ్సైట్ను సంప్రదించగలరు.

# మెదక్ నియోజకవర్గంలో ప్రతి వ్యక్తికి వైద్యం ఉచితంగా అందాలి

**సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం**

**మందుల కొరత లేకుండా చూడాలి**

**అన్ని రకాల పరీక్షలు ప్రభుత్వ దవాఖానాలో చేయాలి**

**సొంత ఖర్చులతో అంబులెన్స్ ఏర్పాటు**

**జిల్లా వైద్యాఅధికారుల సమీక్షా సమావేశంలో**

**మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి ( బైండ్ల లక్ష్మణ్ )



స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జిల్లా వైద్యాధికారులతో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తో సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు కట్టడి చేయాలని జిల్లా అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. నియోజకవర్గంలో జబ్బు పడ్డ ప్రతి వ్యక్తి ఉచితంగా వైద్యం అందాలన్నారు.మలేరియా, డెంగీ ,టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు పొంచి ఉండే ప్రమాదం ఉన్నందున అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరీక్షలు జరిపించాలని అన్నారు.తన సొంత నిధులతో జిల్లా ఆసుపత్రికి అంబులెన్స్ కేటాయిస్తానని అలాగే ప్రభుత్వం నుంచి వచ్చే అంబులెన్స్ కూడా త్వరలో ఇప్పిస్తానని తెలిపారు. మందులో అందుబాటులో ఉండాలని , అన్ని రకాల పరీక్షలు ప్రభుత్వ హాస్పిటల్ లో నిర్వహించాలన్నారు.ప్రతి ప్రభుత్వ హాస్పిటల్లో తాగునీటి ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు వానకాలం లో వ్యాధులు సడలకుండా అప్రమత్తంగా ఉండాలని జ్వరం లక్షణాలు లాంటివి కనబడితే ఆందోళన గురికాకుండా ప్రభుత్వ హాస్పిటల్ లో వైద్యం చేసుకోవాలన్నారు.వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించాలని కాచి చల్లార్చిన నీటి మాత్రమే తాగాలని తెలిపారు. ప్రజల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. నియోజకవర్గంలో పెండింగ్ ఉన్న ఆరోగ్య కేంద్రాలను పూర్తి చేయాలన్నారు. మండలాలవారీగా వైద్యాధికారులతో ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు మాట్లాడుతూ వానకాలం వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. అల్పాహారం వేడి చేసిన భోజనం తీసుకోవాలన్నారు. నిలువ చేసిన పదార్థాలు బయట తినుబండాలకు దూరంగా ఉండి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ

**పాల్గొన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాధం**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ భారీ విజయాన్ని నమోదు చేసుకొని అధికారంలోకి వచ్చిన సందర్భంగా గురువారం బోనకల్ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ, బిజెపి జనసేన ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి రావినూతల బోనకల్ గ్రామాలలో భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు, పార్లమెంటరీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, జిల్లా ఉపాధ్యక్షులు మల్లాది హనుమంతరావు ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. బోనకల్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు,టిడిపి మాజీ మండల అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి అనంతరామయ్య విగ్రహం కు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలోని సినిమా హాల్ సెంటర్ వద్ద 20 కేజీల బారి కేక్ కట్ చేసి నూతన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ వాసిరెడ్డి రామనాధం మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి పట్టిన సైకో పీడ వదిలి సైకిల్ పాలన వచ్చిందని, గత ఐదేళ్లలో ప్రజలు అన్ని విధాలుగా పలు ఇబ్బందులకు గురయ్యారని, విజనరీ లీడర్ చంద్రబాబు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. తెలంగాణలో కూడా పార్టీ అభివృద్ధికి చంద్రబాబు నాయుడు ప్రత్యేక ప్రణాళికలను తీసుకొస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, తెదేపా నాయకులు నందమూరి సత్యనారాయణ, సాదినేని హనుమంతరావు, తుళ్లూరు కొండలు రావు, పాపినేని వెంకటయ్య, కళ్యాణపు వెంకటేశ్వర రావు, మామిళ్ళ నరసింహారావు, మామిళ్ళ కొండలరావు గంగుల శ్రీనివాసరావు, బండి రామారావు సంద్ర ప్రసాద్, మందా నరేందర్ మండేపూడి గోర్కేకరివేద పిచ్చయ్య,సాధినేని కొండలరావు, చావా హనుమంతరావు, గుడిమళ్ల శ్రీను,గుడిమళ్ల గోపి యనమద్ది ఆదయ్య, రావూరి మంగయ్య, ఏసుపోగు నాగేశ్వరరావు వట్టికొండ నవీన్, బండి శీను, కంచేటి వెంకటేశ్వర్లు కంచర చిన్నప్ప బీజేపీ నాయకులు వీరప్పనేని అప్పారావు, గుగులోతు నాగేశ్వరరావు, గంగుల నాగయ్య బోయినపల్లి గోపాలు,జనసేన నాయకులు గుగులోతు దుర్గ ప్రసాద్, బాదావత్ తరుణ్ బాధావత్ కళ్యాణ్ గుగులోత్ సాయి బాధావత్ సూర్య వరి కళ్ళ వెంకటేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు మంద అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాల కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపించాలి



టైమ్స్ఆఫ్ వార్త-తొర్రూరు:

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం వ్యవసాయ శాఖలో జరిగిన విత్తన కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంద) జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. శుక్రవారం రైతు సంఘం పార్టీ ప్రతినిధి బృందంతో కలిసి రవి తొర్రూర్ డిప్యూటీ ఎమ్మార్వోకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 1600 బస్తాలను రైతుల పేరుతో భోగస్ అగ్రోస్ ద్వారా అమ్ముకున్న అధికారులు, దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, అన్ని శాఖల అధికారులు మీడియాలలో ప్రైవేట్ షాప్ లలో తనికీల పేరుతో హడావుడి చేస్తూ చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. తూతూ మంత్రంగా విచారణ చేయిస్తున్న జిల్లా వ్యవసాయశాఖ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా నిరసిస్తున్నామని అన్నారు. ఈ అవతవకలపై యుద్ధ ప్రాతిపదికన విచారణ పూర్తి చేసి దోషులపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రూ.2 లక్షల రైతు రుణమాఫీని అమలు చేసి, నూతన రుణాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముందంపల్లి వీరన్న మాట్లాడుతూ... ఎమ్మెస్ స్వామినాథన్ కమిషన్ రిపోర్ట్ ప్రకారం రైతు పంటలకు గిట్టుబాటు ధర నిర్ణయించి అమలు చేయాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, లేదంటే ఆందోళనలు తప్పవని అన్నారు. డిప్యూటీ ఎమ్మార్వో స్పందిస్తూ ఈ అవకతవకలపై ఉన్నతాదికారులకు సమాచారం అందించి, తగిన చర్యలు తీసుకునేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బండపల్లి వెంకటేశ్వర్లు, రైతు సంఘం డివిజన్ ఉపాధ్యక్షుడు పల్లెల పాపారావు, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు అనిల్, గజ్జి యాకయ్య, సాయిలు, మధు, వెంకన్న, యాకమ్మ తదితరులు పాల్గొన్నారు. స్పందించిన డిప్యూటీ ఎమ్మార్వో ఉన్నతాధికారులకు తెలియజేస్తానని హామీ ఇచ్చారు.

# విద్యుత్ ఘాతకానికి బలైన 11 మూగజీవాలు...!



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ ఘాతానికి 11 మూగజీవాలు మృత్యువాత పడిన విషాద సంఘటన చోటుచేసుకుంది. మండలంలోని మంగోలి గూడెంలో ఏడు ఎద్దులు,ఒక ఆవు మృతి చెందాగా మేఘ్య తండాలో రామచంద్ర తండా, లాకావత్ తండాకు చెందిన మూడు ఎద్దులు విద్యుత్ ఘాతుకానికి బలి అయ్యాయి. స్థానికులు చెప్పిన కథనం ప్రకారం మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలంమం గోలిగూడెం గ్రామంలో నునావతు రామచంద్రు (1) ఆవు, నునావత్ రమేష్ (2) ఆవులు, నునావత బాలాజీ (1) ఎద్దు, భానోత్ ఎంకన్న (1) ఎద్దు, మచ్చ రాములు (1) ఎద్దు, నునావత్ నరేష్ (1) ఎద్దు, నునావత్ వెంకన్ (1 )ఎద్దు, రామచంద్ర తండా, లాకావత్ తండాకు చెందిన బానోత్ శ్రీను, లాకావత్ సురేష్, లాకావత్ బాలుకు చెందిన మూడు దుక్కిటెద్దులు ఉదయం మేతకు వెళ్లగా గత రాత్రి వచ్చిన గాలిదమ్మకు కరెంటు పోల్ వద్ద వైరు కింద పడి ఉండగా మేతకు వెళ్లిన మూగజీవాలు విద్యుత్ వైర్లు తాలిగి చనిపోవడం జరిగిందని తెలిపారు. ఒకేరోజు 11 మూగజీవాలు మృత్యువాత పడటంతో తండా వాసులు బోరున విలపించారు. మూగజీవాల విలువ సుమారు ఏడు లక్షల ఉంటాయని తెలిపారు. జిల్లా విద్యుత్ అధికారులు స్పందించి రైతులకు న్యాయం చెయ్యాలి చనిపోయిన మూగజీవాల యజమానులు డిమాండ్ చేశారు.



# కవిత జ్యుడీషియల్ రిమాండ్ పొడిగింపు

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో బిఆర్ఎస్ ఎంఎల్ సి కవిత జ్యుడీషియల్ రిమాండ్‌ను రౌస్ అవెన్యూ సిబిఐ ప్రత్యేక కోర్టు పొడిగించింది. సిబిఐ కేసులో రిమాండ్‌ను ఈ నెల 21వ తేదీ వరకు పొడిగించింది. జైల్లో చదువుకోవడానికి తనకు పుస్తకాలు కావాలని కవిత కోర్టును కోరింది. ఆమె విజ్ఞప్తికి కోర్టు ఆమోదం తెలిపింది. కవితకు జైల్లో ఎనిమిది పుస్తకాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. అంతకుముందు, మద్యం పాలసీ కేసులో కవిత పాత్రపై సిబిఐ సప్లిమెంటరీ ఛార్జిషీట్‌ను దాఖలు చేసింది.

# ఎలాంటి తప్పు చేయలేదు: నటి సమంత

హైదరాబాద్: ఓ మామూలు స్థాయి నుంచి అగ్ర నటి స్థాయికి ఎదిగిన చరిత్ర సమంతది. అందం, అభినయంలో ఆమెకు ఆమెసాటి. ఎన్నో విజయవంతమైన సినిమాలు చేసి మెప్పు పొందింది. కొన్నాళ్లు స్నేహం చేసి అక్కినేని నాగార్జునను పెళ్లి చేసుకుంది. అయితే వారిద్దరి మధ్య ఏమి జరిగిందో తెలియదు కానీ పరస్పర అంగీకారంతో విడిపోయారు. ఆ తర్వాత ఆమె ఆరోగ్య సమస్యలు కూడా ఎదుర్కొంది. మయోసైటిస్ అనే అరుదైన జబ్బును ఎదుర్కొంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో సమంత కొన్ని విషయాలు బయటపెట్టింది. 'పుష్ప' సినిమాలో 'ఊ అంటావా మావ' ఐటెం సాంగ్ చేయడానికి తన కుటుంబ సభ్యులు ఒప్పుకోలేదని, విమర్శలు వస్తాయని భయపెట్టారని చెప్పింది. ఐటెం సాంగ్ ఎందుకు చేయకూడదు..తప్పేంటనా వైవాహిక జీవితంలో కూడా నేను నిజాయితీగానే ఉన్నాను ఐటెం సాంగ్ అవకాశాన్ని ఎందుకు వదులుకోవాలి? అందుకే ఓకే చెప్పాను" అని వివరించింది.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 994878066

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
08-06-2023



# ఎన్డీఏ పక్ష నేతగా ఏకగ్రీవంగా మోడీ నియామకం

## మూడోసారి ప్రధాని కాబోతున్న మోడీకి శుభాకాంక్షలు

## బుల్లెట్ కృష్ణ నాయక్ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



డిల్లీ పార్లమెంట్ పాత భవనంలో పార్లమెంట్ పక్ష నేతను ఎన్నుకునే కార్యక్రమంలో బీజేపీ పక్షనేతగా ఎన్డీఏ పక్షనేతగా పార్లమెంట్ పక్షనేతగా ప్రధాని నరేంద్ర మోడీ పేరును ఎన్డీఏ కూటమి నేతలందరి సమక్షంలో కేంద్ర రక్షణ మంత్రి శ్రీ రాజ్ నాధ్ సింగ్ ప్రవేశ పెట్టగా కేంద్ర హెూం మంత్రి శ్రీ అమిత్ షా నితిన్ గడ్కరి చంద్రబాబు నాయుడు చిరాగ్ పాశ్వన్ పవన్ కళ్యాణ్ మొదలైన కూటమి నేతలు అమోదించారు. ఎన్నికైన ఎన్డీఏ ఎంపీ అభ్యర్థులు అందరు కరతాల ధ్వనులతో మోడీ మోడీ నినాదాలతో మద్దత్తు తెలిపి ప్రధాని నరేంద్ర మోడీ ఎన్ డీ ఏ పక్ష నేతగా పార్లమెంటరీ పార్టీ పక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన సందర్భంగా బుల్లెట్ కృష్ణ నాయక్ బీజేపీ మానుకోట జిల్లా ఉపాధ్యక్షులు శుభాకాంక్షలు తెలియజేసారు వరుసగా మూడో సారి ఎన్డీఏ పక్ష నేతగా మోడీ ఎన్నుకునందుకు కూటమి నాయకులకు ఎంపీలందరికి కృష్ణ నాయక్ ధన్యవాదములు తెలియజేసారు. ఈ సందర్భంగా ప్రజలందరికి కూడా కృష్ణ నాయక్ శుభాకాంక్షలు తెలియజేసారు. ప్రజల్లో నమ్మకం కూడగట్టుకోలేని కాంగ్రెస్ పార్టీ పదేళ్ల తర్వాత కూడా 100 సీట్లను సాధించలేకపోయింది. సెంచరీ కూడా కొట్టని కాంగ్రెస్ పార్టీ ఫలితాల తర్వాత సంబరాలు చేసుకోవడం వెర్రితనానికి పరాకష్ట. 2014, 2019, 2024 మూడు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిన సీట్లు బిజెపి గెలిచిన అత్యల్ప సీట్ల సంఖ్య 240 కన్నా తక్కువ అని కృష్ణ నాయక్ గుర్తుచేశారు ప్రజల ఆశీస్సులులతో వికిశిత్ భారత్ విశ్వగురు భారత్ ప్రపంచ ఆర్థిక శక్తిగా భారత్ లక్ష్యంగా ప్రధాని మోడీ పరిపాలన ఉండబోతున్నదని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బుల్లెట్ కృష్ణ నాయక్ మీడియాతో పంచుకున్నారు.

# బ్యాంక్ ఉద్యోగులకు వీడ్కోల సన్మానం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రంలోని కెనరా బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న బ్యాంక్ మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్,అటెండర్ లు బదిలీల్లో భాగంగా వివిధ జిల్లాలకు బదిలీ కాగా ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన నాయకులు ఘనంగా సన్మానించారు.ఈమేరకు కెనరా బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ గా గత రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న సునీల్ కుమార్ ఫీల్డ్ ఆఫీసర్ పనిచేస్తున్న శివ,అటెండర్ మల్కిలు బదిలీపై ఇతర జిల్లాలకు వెళ్లారు.ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పీ వైస్ చైర్మన్ రజితయాదవ్, మాజీ సర్పంచులు ఆకుల మాధవి శ్రీనివాస్, ఎల్లయ్య యాదవ్, మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్ తో పాటు పలువురు నాయకులు, గ్రామస్తులు వీడ్కోల సమావేశం ఏర్పాటు చేసి శాలువలతో,పూలమాలలతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

# పేదలకు వైద్యం అందిస్తున్న ఆర్ఎంపీలపై కక్షతగదు

## ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వైద్యం చేస్తాం

## ఆర్ఎంపీల సంఘం బొనకల్ మండల అధ్యక్షులు యంగల గౌతం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



ఆర్ఎంపి పిఎంపీలపై రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ ఎన్ఎం సీ అధికారుల దాడులను ప్రభుత్వం నిలిపివేయాలని ఆ సంఘం బొనకల్ మండల అధ్యక్షులు, యంగల గౌతం. ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆర్ఎంపి, పిఎంపీల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు, పేదలకు ప్రధమ చికిత్స అందించి ప్రాణాల కాపాడుతున్న వైద్యులపై దాడులు చేయటం సరికాదన్నారు, తమ సంఘం ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటుం దన్నారు. దాడులు చేసి వైద్యశాలలు మూసివేయడంతో ఆర్ఎంపి, పిఎంపీలు పూట గడవని స్థితికి వచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే వైద్యం నిర్వహిస్తామని దాడులు నిలిపివేయాలని ఆయన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి,కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, లకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కార్యదర్శి బాలస్వామి,(బాలు) తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

## డిఆర్డిఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమరయ్య

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:






పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిఆర్డిఏ ఇల్లంద క్లస్టర్ కోఆర్డినేటర్ గోలి కొమరయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పరపల్లిలో పంచాయతీ కార్యదర్శి దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ ఐక్య సంఘాల ప్రతినిధులకు పచ్చదనాన్ని పెంచు పర్యావరణాన్ని పరిరక్షించు అనే నినాదంతో నిర్వహించిన అవగాహన సదస్సులో కొమరయ్య పాల్గొని మాట్లాడారు. ముందుగా ఉప్పరపల్లి-వరంగల్ ప్రధాన రహదారిపై మహిళలతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ వేణు, పంచాయితీ కార్యదర్శి దేవేందర్, టెక్నికల్ అసిస్టెంట్ రాజు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్లు కట్ట రజిత, దాడి భవాని, వివో ప్రతినిధులు అనిత, యాకలక్ష్మి, సునీత, సంధ్య, ఫీల్డ్ అసిస్టెంట్ బిక్షపతి, సరోజన, కారోబర్ సారయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది తిరుపతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా ఎంపీ కావ్యను కలిసిన కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:



వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువాలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... దళిత, బడుగు బలహీన వర్గాలకు, నిమ్న కులాల వారి సంక్షేమం కొరకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కందికా ఎల్లస్వామి పాల్గొన్నారు.

# నేటి నుంచి ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు

(మొదటి పేజీ తరువాయి)..

తెలిపారు. వారికి పదోన్నతుల ఆర్డర్లను జారీ చేస్తామని వివరించారు. ఈనెల 12,13 తేదీల్లో స్కూల్ అసిస్టెంట్ల ఖాళీల వివరాలను ప్రకటిస్తామని పేర్కొన్నారు. 14న అభ్యంతరాలను స్వీకరిస్తామని తెలిపారు. ఈనెల 16 నుంచి 18 వరకు స్కూల్ అసిస్టెంట్ బదిలీల కోసం వెబ్ఆప్షన్లను నమోదు చేయాలని సూచించారు. ఈనెల 19న వారికి కౌన్సెలింగ్ నిర్వహించి బదిలీల ఉత్తర్వులను జారీ చేయాలని కోరారు. ఈనెల 20న స్కూల్ అసిస్టెంట్ ఖాళీల వివరాలను ప్రకటించాలని తెలిపారు. 21 నుంచి 24 వరకు ఎస్జీటీలకు స్కూల్ అసిస్టెంట్ పదోన్నతుల కోసం వెబ్ఆప్షన్లను స్వీకరిస్తామని వివరించారు. ఆయా తేదీల్లో పదోన్నతుల ఆర్డర్లను ఇవ్వాలని సూచించారు. 25న ఎస్జీటీల ఖాళీలను ప్రకటించాలని తెలిపారు. 26 నుంచి 28 వరకు తుది సీనియార్టీ జాబితాను ప్రకటిస్తామనీ, వెబ్ఆప్షన్లను స్వీకరిస్తామనీ, కౌన్సెలింగ్ నిర్వహించి ఎస్జీటీలకు బదిలీలు చేపడతామని పేర్కొన్నారు. ఈనెల 29 నుంచి 30 వరకు ఎస్జీటీలకు బదిలీల ఉత్తర్వులను జారీ చేస్తామని తెలిపారు.

## ఉపాధ్యాయ సంఘాల హర్షం

రాష్ట్రంలో ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులను చేపట్టేందుకు షెడ్యూల్ను విడుదల చేయడం పట్ల ఉపాధ్యాయ సంఘాలు హర్షం ప్రకటించాయి. ఈ మేరకు టీఎస్యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి, ఎస్టీయూటీఎస్ అధ్యక్షులు ఎం పర్వత్రెడ్డి, జి సదానందంగౌడ్, పీఆర్టీయూటీఎస్ అధ్యక్షులు పింగిలి శ్రీపాల్రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్రావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను సజావుగా నిర్వహించి పూర్తి చేయాలని కోరారు. ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి ఉపాధ్యాయులు సహకరించాలని సూచించారు.

# ఎన్డీఏ నేతగా మోడీ

(మొదటి పేజీ తరువాయి)..



పైగా సీట్లు సాధించామని తెలిపారు. మోడీ వెనుక తామంతా ఉన్నామని ప్రకటించారు. ఎన్డీఏ పక్ష నేతగా మోడీకి వారి పూర్తి మద్దతు ఉంటుందన్నారు

## మోడీ కూడా పోటీపడి..

ప్రధాని మోడీ మాట్లాడుతూ లక్షలాది మంది కార్యకర్తలు రాత్రింబవళ్లు కష్టపడటంతో ఎన్డీఏ కూటమి మెజార్టీ సాధించిందని ప్రధాని మోడీ అన్నారు. కూటమికి మద్దతు తెలిపిన పార్టీలు, అధినేతలు, ఎంపీలకు మోడీ ధన్యవాదాలు తెలియజేశారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్పై మోడీ ప్రశంసలు కురిపించారు. ”ఇక్కడ కూర్చున్నాడు చూడండి.. ఈయన పవన్ కల్యాణ్ కాదు, తుఫాన్” అని సంబోధించారు. దానికి పవన్ కల్యాణ్ ఉబ్బితబ్బి బ్బైపోయారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి ప్రజలు అఖండ విజయం అందజేశారని గుర్తుచేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తో కలిసి పవన్ కల్యాణ్ చారిత్రాత్మక విజయం సాధించారని అన్నారు.

## ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా..

ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా మోడీ పేరును సీనియర్ బీజేపీ నాయకుడు రాథ్నాథ్సింగ్ ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనకు బీజేపీ నాయకులతో పాటు ఎన్డీఏ నేతలు మద్దతు పలికారు. లోక్సభలో బీజేపీ నాయకుడిగా, ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ, బీజేపీ పార్లమెంటరీ పార్టీ నేతగా.. ఇలా మూడు ప్రతిపాదనలకు మోడీ పేరును రాజ్నాథ్ సింగ్ సిఫారసు చేశారు. మద్దతు తెలిపిన బీజేపీ అగ్రనాయకులు అమిత్ షా, నితిన్ గడ్కరీ వంటి సీనియర్ నాయకులు, ఎన్డీఏ ఇతర సీనియర్ నాయకులు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, హెచ్డి కుమారస్వామి (జేడీఎస్, కర్నాటక), బీహార్ సీఎం, జేడీ(యూ) చీఫ్ నితీశ్ కుమార్లు ఉన్నారు. దీంతో భారతదేశ మూడో ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయటానికి మోడీకి మార్గం సుగమమైంది. దీనితో పాటు మోడీని కూటమి అధినేతగా ప్రతిపాదిస్తూ బీజేపీ అధ్యక్షుడు జె.పి నడ్డా చేసే తీర్మానాన్ని ఆమోదించటం కోసం ఎన్డీఏ ఎంపీలతో పాటు కూటమిలోని ముఖ్యమంత్రులు, సీనియర్ నాయకులు హాజరయ్యారు. కాగా, కూటమి నేతగా తనను ఎన్నుకోవటంతో మద్దతిస్తున్న ఎంపీల జాబితాను మోడీ.. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి సమర్పించారు. కూటమి నేతలతో కలిసి శుక్రవారం సాయంత్రం రాష్ట్రపతి భవన్కు వెళ్లిన ఆయన.. ద్రౌపది ముర్ముతో సమావేశమయ్యారు. తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. అనంతరం, మోడీ మీడియాతో మాట్లాడారు.

# 28లోగా పనులు పూర్తవ్వాలి!

(మొదటి పేజీ తరువాయి)..

మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్లో 80 శాతం పనులు పూర్తి కావొచ్చాయన్నారు. సుందిళ్లలో మాత్రం పనులు నత్తనడకన సాగుతుండటంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టడానికి గత ప్రభుత్వం రూ.94 వేల కోట్లు ఖర్చు చేస్తే లక్ష ఎకరాల ఆయకట్టు మాత్రమే తయారైందని, అది కూడా ఇప్పుడు కుంగుబాటుకు గురైందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్లోని మూడు బ్యారేజీలకు నష్టం వాటిల్లిందని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన 94 వేల కోట్ల రూపాయలకు వడ్డీ కడుతున్నామన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ను ఎల్అండ్టి, అన్నారం ఆఫ్రాన్ కన్స్ట్రక్షన్స్, సుందిళ్ల బ్యారేజీని నవయుగ కంపెనీలతో తాత్కాలిక మరమ్మతులు చేపిస్తున్నామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్పై జ్యుడీషియల్ విచారణ నడుస్తోందని తెలిపారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన దోషులకు శిక్ష తప్పదని అన్నారు. గత ప్రభుత్వం పాలమూరు- రంగారెడ్డికి రూ.23,500 కోట్లు ఖర్చు పెట్టి ఎకరం ఆయకట్టు ఇవ్వలేదన్నారు. సీతారామ ప్రాజెక్టుకు రూ.7000కోట్లు ఖర్చుపెట్టినా ఎకరం ఆయకట్టు ఇవ్వలేదన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే తుమ్మిడిహట్టి దగ్గర రూ.38వేల కోట్లతో 16లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు డిపిఆర్ సిద్ధం చేసినట్టు తెలిపారు. గత ప్రభుత్వం ఆ ప్రాజెక్టు పక్కన పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేస్తే దీని కరెంట్ బిల్లే రూ.10 వేల కోట్లు వస్తోందని ఎద్దేవా చేశారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఎకరాలు సాగులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా మల్లన్న..

(మొదటి పేజీ తరువాయి)..



ప్రక్రియ కొనసాగగా.. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న దాదాపు 18వేల ఓట్లతో ముందంజలో ఉన్నారు. కోటా ఓటు రాకపోవడంతో ఎన్నికల నిబంధనల ప్రకారం మల్లన్నను విజేతగా ప్రకటించేందుకు ఎన్నికల కమిషన్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి(సీఈవో)ని కోరుతూ రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన లేఖ పంపారు. చివరకు సీఈవో అనుమతితో ఎమ్మెల్సీగా మల్లన్న గెలుపొందినట్లు ఆర్వో ప్రకటించారు.

## బీఆర్ఎస్ ఆశలు గల్లంతు

స్వతంత్ర అభ్యర్థి అశోక్కుమార్, బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్రెడ్డి ఎలిమినేట్ అయితే... వారి బ్యాలెట్లలో తమకు ద్వితీయ ప్రాధాన్యత ఓట్లు అధికంగా వస్తాయని భావించిన బీఆర్ఎస్ ఆశలు గల్లంతయ్యాయి. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్రెడ్డికి బీజేపీ క్యాడర్తో సన్నిహిత సంబంధాలు ఉండడం, ఆయన ఇటీవలి వరకు బీజేపీలో క్రియాశీలకంగా పని చేసి ఉన్న నేపథ్యంలో బీజేపీకి మొదటి ప్రాధాన్య ఓటేసిన ఓటర్లలో సింహభాగం ద్వితీయ ప్రాధాన్య ఓటును రాకేశ్రెడ్డికి వేస్తారని భావించారు. అయితే, ఆ ఓట్లు రాకేశ్కు ఏకపక్షంగా పడలేదు. రాకేశ్తో సమానంగా మల్లన్నకు ఓట్లు దక్కాయి. చివరి వరకూ ఆధిక్యంలో ఉన్న మల్లన్ననే విజయం వరించింది.

## ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు : మల్లన్న

విజయం ఖాయం కావడంతో రాత్రి పది గంటల సమయంలో కాంగ్రెస్ అభ్యర్థి మల్లన్న కౌంటింగ్ హాల్ బయటకు వచ్చి విజయసంకేతం చూపారు. ద్వితీయ ప్రాధాన్య ఓట్ల లెక్కింపు తర్వాత కూడా తాను 18వేల పైచిలుకు మెజార్టీతో ఉన్నానని, లాంఛనాలు పూర్తయ్యాక అధికారికంగా ప్రకటిస్తారని వెల్లడించారు. తన గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రకటన రాకముందే ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకోగా, సోషల్మీడియాలో శుభాకాంక్షల వెల్లువ కొనసాగింది.

## నైతిక విజయం నాదే: రాకేశ్రెడ్డి

తాను సాంకేతికంగా ఓడినా, నైతికంగా తనదే గెలుపని బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్రెడ్డి పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ చట్టసభలో అడుగుపెట్టలేకపోయినా ప్రజల తరుపున ప్రభుత్వంతో పోరాడుతూనే ఉంటానని ప్రకటించారు. తన గెలుపుని అన్ని రాజకీయ పార్టీలు కోరుకున్నాయని, జేడీలక్ష్మీనారాయణవంటి మేధావులు తనకు మద్దతు ఇచ్చారని తెలిపారు. వారందరికీ కృతజ్ఞతలు చెప్పారు. 12ఏళ్లుగా ప్రజల కోసం పనిచేస్తున్నానని, బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నికలో పోరాటపటిమ చూపారని కొనియాడారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066